R. No. M. 3152. 12 పేజీలు అర్ధణా

ప్రతిగ్రామం
ప్రతిపల్లో
పండాలె.
ప్రతిరైతు
చదువు
కోవాలె,
అనాను—

జమీన్ రైతు

లోకానికి అన్నం పెట్టేది
నేను-

ఎండి లేక మలమల మాడి చచ్చేది
నేను-
—రైతు.

సంవత్సర
చందా రు 3
—
పల్లెల్లో ప్రక
టన లందిం
చాలంటే
ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 15—10—37. | సంచిక 42

మూడు మాసాల్లో ప్రపంచ యుద్ధమా?

—సంజయుడు.

నేటి ప్రపంచపరిస్థితులలో మరొక మూడు నాలుగు మాసములవరకు ఎట్టిమార్పును గాని చెందక ఉండినట్లయిన ప్రపంచ యుద్ధము రాకతప్పదు అంటారు స్పానిష్‌ప్రభుత్వ ప్రధాని డాక్టర్ నెగ్రిన్.

ప్రపంచయుద్ధం.

ఆమాటకు ఇప్పటికి గత రెండుసంవత్సరముల నుండీ ప్రతివార్తాపత్రిక ప్రకటించుచుండెను.

1935 లో అబిసీనియా యుద్ధం.

[illegible]

తుందని అందరూ అనుకుంటూ వచ్చారు.

యుద్ధం అంటే అంత తేలికైనపనికాదు. యుద్ధంలోకి దిగాలి అంటే వెనుక ముందరలు ఎన్నో ఆలోచించుకోవాలి. అన్నీ ఆలోచించే బ్రిటన్ అబిసీనియాయుద్ధంలో ఏలాంటి జోక్యం గాని కల్పించుకోలేదు ఇటలీతో మెల్లగా తనకు కావాల్సినంతవరకు పనులు చేయించుకుందామనే ఉద్దేశ్యమే.

* * *

అయింది ఆ అబిసీనియాఘట్టము. ప్రపంచయుద్ధం ఇంకరాదని కనీసం మరొక 10 సంవత్సరాలవరకు దేశంలో శాంతికేవరకు స్థానంఉందని అనుకున్నారు.

ప్రపంచయుద్ధం రాలేదుకాని శాంతిమాత్రం అంతరించింది.

యుద్ధాలు ఒకదానితరువాత మరొకటి ఆలా గాలిప్లీవ్‌లా అంతులేకుండా వస్తూనేవున్నవి.

గతసంవత్సరంలో ప్రారంభమైంది స్పానిష్ విద్రోహము. సంవత్సరమునకు పైగా అయినది. నేటికిని యుద్ధజ్వాలలు ప్రకాశించుచునే యున్నవి.

పేరుకనే అది విద్రోహం. కాని అసలు అది ఒక చిన్న విశ్వసంగ్రామమనే అనవచ్చు. జర్మనీ ఇటలీవారు ఫ్రాంకోసేనానికిబాహాటముగ సాయముచేయుచున్నారు. అంతేగాదు—

ప్రభుత్వమునకు సాయపడు ఇతరదేశముల నావలను నాశముచేయుచున్నారు. జలాంతర్గాముల నుపయోగించి మధ్యధరాసముద్రములో నావల తిరుగుటకే కష్టముగ నున్నది. ఎట్టి రక్షణగాని లేదు.

మధురాక్షసి సంహారం



[త్రాగుబోతు తనమనే రాక్షసిని సంహరించడానికి రాజగోపాలాచారిని మహాత్మునికి ప్రోత్సహిస్తున్నాడు.]

సీ॥ చాపమెక్కిడియును - రోషంబు దొడిగియు
సంశయింతువేల - హింసయనుచు
ఈమె మహాపాపి - ఈమె సంహార
మతుల శుభముగూర్చు - నయ్య ప్రజకు.

—

ఈసమస్యగూర్చి విచారించుటకే నియాన్‌లో గతమాసమునందు వివిధదేశముల ప్రతినిధులు సమావేశమైరి. కాని ఏదోనెపముగాని ఇటలీ జర్మనీ దేశములు బహిష్కరించినవి.

తిరిగి స్పానిష్‌సమస్యనుగూర్చి విచారించుటకు ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీదేశములు చర్చించుట యుక్తమని తలంపబడెను. కాని ఇందుకు ఇటలీ సమ్మతింపలేదు. ఈసమస్యను కటస్థవిధాన సంఘమే పరిష్కరింపవలెనంటూను ఇటలీప్రభుత్వం.

కాని కటస్థవిధానసంఘం నిరుపయోగమైంది.

[illegible]

అయితే ఇంకనూ ఇటాలియన్ జర్మనీ, సేనలు స్పెయిన్ విద్రోహుల సహాయార్థం విరివిగా పంపబడుతూ ఉన్నవని ఈ వారంలోనే 15 వేల సైనికులు కాడిజ్ వద్ద దిగిరని తెలుస్తూవుంది. భవి ష్యత్తు కార్యక్రమమునుగూర్చి ఈఫ్రాన్సు బ్రిటన్ దేశములు ఆలోచించుతూనే వుంటారు, ఈలోపల జరిగేది జరుగుతూనే ఉంటుంది.

కాని ప్రపంచయుద్ధం మాత్రం వస్తుందనీ అందులో బ్రిటన్ అమెరికా దేశాలు జోక్యంకలుగ జేసుకోవక తప్పదని ఇప్పటికే చాలామంది అంటున్నారు.

పైవాటే ఇందుకు [illegible] అవుతుంది. ఈనెల 15 రోజులనుంచి జపాన్ చైనావధగావించుతూ ఉంది. ఒకరాష్ట్రం తరువాత మరొకటి ఇలాగే ఆక్రమించుకుంటూ వస్తూంది. కాని, గతవారం రోజులలో కొంత నిదానంగానే జరుగుతూవుంది. జపాన్ విధానమును అందరూ ఖండించారు. "దారుణం, అమానుషం" అంటున్నారు రవీంద్రుడు.

అమెరికాఅధ్యక్షుడుకూడా కళ్లుతెరచినాడు. ఇట్టి ఘాతుక కృత్యాలు జరుగుతూవుంటే రెండు కళ్లు మూసిచెప్పి ఊరుకొనుటకు వీలులేదన్నారు. కాని వంటరిగా అమెరికా ఏమిచేయదు. బ్రిటన్ తోడ్పాటుపై చాలావరకు ఈసమస్య ఆధారపడి వుంటుంది.

అప్పుడే హిట్లర్ ముస్సోలినీలు జపాన్ కు సాయముచేయ ప్రారంభించిరను వార్తవచ్చినది.

ప్రపంచ నాగరికతను, ఆధునిక రాజ్యాంగ విధానముల కిది పరీక్షా సమయము. ఈ యుద్ధంలో

మిగతా 13 పేజీలో చూడుడు.

జమీందారీలలోని ఘోరశిస్తులు

—(o)—

పెద్దల అభిప్రాయాలు.

రమేశ చంద్రదత్తు

పర్మనెంటు సెటిల్‌మెంటు విధానము రైతులకు చాల అన్యాయము కలిగించెను. దీనియందు ముఖ్యముగ మూడులోపములున్నవి.

1. శిస్తు రేట్లను, భూమిహక్కుదారులను నిర్ణయించుటలో చాల లోపములు జరిగెను.

2. రైతులనుగూర్చి కారన్‌వాలీసు ఆలోచించలేదు. జమీందారులదగ్గర మితశిస్తులు రాబట్టుకొనవలెనని ఎన్నిసారా వీరులు చెప్పిరిగాని రైతులపై హెచ్చుపన్నులు వేసి బాధించకుండ అటంకపరచుటనుగూర్చి ప్రయత్నించలేదు.

3. జమీందారులు ప్రభుత్వమునకు బాకీగా నుండరను తలంపుతో భూమియందు హక్కులు కలిగించెను. జమీందారీ యిలాకాశిస్తు నిర్ణయ విధానమున కొకదారి దొరకలేదని ప్రభుత్వమే అంగీకరించుచున్నది.

బెంటింక్ ప్రభువు.

1808 లో బెంటింక్ ప్రభువుగారు వంశపారంపర్యపు జమీందారులుగల బంగాళాదేశమునకు జమీందారీ సెటిల్మెంటుపనికి వచ్చునుగాని అట్టి జమీందారులులేని మద్రాసురాష్ట్రములో యిది పనికిరాదనియు రైతువారి సెటిల్మెంటు యుండవలయుననియు నుడివిరి.

శిస్తునిర్ణయ విధానములు గురించి గమనించదగిన మాత్రము 1858 సం॥లో కంపెనీ డైరక్టర్లు మద్రాసు ప్రభుత్వమునకు యిట్లువ్రాసిరి.

"భూములపై గవర్నమెంటుకుగల హక్కు రివిన్యూయేగాని అద్దెకాదు. రైతు స్వంతవ్యవసాయము చేసికొన్నను యితరులకిచ్చినను కొంత మిగులునట్లు సాధ్యమైనంత తేలికగా తీసుకొనబడునది ప్రభుత్వపు రివిన్యూ అనబడును. కాబట్టి శిస్తును నికరపుపంటమీద లేక నికరాదాయము మీద వేయవలెనేకాని అసలు పంటమీదకాదు 1850 సం॥నాటికే రైత్వారీయిలాకా భూములపై పండుదానిలో వ్యవసాయఖర్చులుపోను మిగిలిన నికరాదాయంలో సగభాగం వరకే ప్రభుత్వము భూమిశిస్తుగా తీసికొనవలెనని అంగీకరించిరి. 1890 నాటికి మద్రాసు సెటిల్మెంటురేట్లన్ని భూమినుండి వచ్చు నికరాదాయముపై ఆధారపడి యున్నవి."

ఫోర్బ్సు, మన్రో ప్రభృతులు.

వీరువురుకూడ జమీందారీ ప్రాంతముల రైతులు ప్రభుత్వపు రైతులు కలిగియుండు హక్కులన్నిటిని కలిగియుండుటకు అర్హులనియు వీరువురకేలాటి భేదములేదని చెప్పియున్నారు. రైతు కృంగిపోవుటకు కారణము జమీందారు తీసుకొను నట్టి విపరీతమైనశిస్తే కారణము. జమీందారు బలపడవలెనంటె రైతుదగ్గర ఎక్కువశిస్తులు తీసికొనరాదు. వ్యవసాయము నభివృద్ధిపరచి రాబడిని పెంపొందించుకొనవలెను.

కుమార్ హిరణ్యకుమార మిట్టర్ గారు:—

సుందర్‌బందు జమీందార్ల సంఘమువారికి తమబాధ్యతలను గుర్తించవలసినదిగా హెచ్చరించుచు జమీందార్లకును రైతులకును భేదాలేదనియు వారుకోరు న్యాయమగుకోరికల నెరవేర్చునట్టి బాధ్యత జమీందార్లమీద నున్నదనిరి. కాబట్టి క్రొత్త శిస్తునిర్ధారణమును జాగ్రత్తచేసి రైతున్యాయాలు ఎంత రాజభాగము చెల్లించవలసి యున్నదో, దాని నిర్ణయిట్టలుచేసి జమీన్ రైతులకు ప్రభుత్వము మహోపకార మొనర్చవలెను.

మాడ్సన్ గారు.

ప్రభుత్వమువారి ప్రతినిధి జమీందారైనను కుదేదారైనను, పాలిగారైనను, తహశీల్‌దారైనను రైతులయందు హక్కులు మారనేరవు వీరందరుకూడ ప్రభుత్వమునకు రాదగిన రాజభాగమును గణాలుచేయుటకు ఏర్పడ్డ మధ్యస్తులు.

హైకోర్టు అభిప్రాయము.

63 Mad. L. J. 485 కేసు సందర్భమున, పర్మనెంటు సెటిల్మెంటు ప్రకారం ఏర్పడ్డజమీన్లలో ప్రభుత్వమువారు ఎంత రాజభాగమును రైత్వారీలలో తీసుకొనుచున్నారో జమీందారీలలోకూడ నంతయే యుండవలెనని సూచించిరి. ప్రభుత్వము రైతులతో శిస్తువిధానమెట్లు నిర్ణయించుకొన్నదో ఆదేవిధముగ జమీందారు నిర్ణయించుకొనవలెను. అట్లు లేనియెడల సరియైనశిస్తు నిర్ణయించుటకు ప్రభుత్వమునకు అధికారముకలదు. ఇదే అభిప్రాయమును జస్టిసు రాలీ (Reilly) గారు వెలిబుచ్చిరి. 65 Mad L. J. 23)

ప్రీవికౌన్సిలు

ఒక తీర్పులో అమీర్ ఆలీగారు 1818 జనవరి తేది నగల రివిన్యూబోర్డువారి క్రింది అభిప్రాయమును సూచించిరి.

సేద్యమే దాక్షిణాత్యులకు ప్రధానవృత్తి. వారికే భూములందు సర్వహక్కులుకలవు. పండించిన పంటలో రాజభాగమును జమీందార్లకుగాని, పాలిగార్లకుగాని, జాగీరుదార్లకుగాని జమకట్టుదురు. కావున చెల్లింపుశిస్తు అధికారులు మారినంతనే మారరాదు.

శిస్తు ఎంత తీసికొనవలెనను ప్రశ్నకు ప్రభుత్వమువారు వ్యవసాయఖర్చులుపోను మిగిలినదానిలో సగము మించరాదను సిద్ధాంతము నుదహరించిరి కదా! జమీందారీలలో శిస్తులను పండినదానిలో మూడుభాగములను మ్రింగివేయుచుండుట ఎరింగియు ప్రభుత్వము మిన్నకుండుటకు కారణమేమి?

పెరహాం వాల్సుగారు.

రాలీగారు చెప్పినట్లు ప్రభుత్వమునకు వచ్చు రాజభాగమే జమీందారులకు పర్మనెంటు సెటిల్మెంటువల్ల చెందుచున్నది. వారు లేనియెడల ప్రభుత్వమునకది వచ్చియుండును. కావున రైతుల యొద్దనుండి రాజభాగమునకు మించిన శిస్తులను జమీందారు రాబట్టుకొనకుండ ప్రభుత్వము కాపాడవలసి యున్నది.

సత్యనాధన్ గారు ఐ. సి. యస్.

జమీందారీలలో రొఖానికి మార్చబడ్డ శిస్తులు చాల హెచ్చుగానున్నవి. య 1 కి రు 30 వరకు గూడ నున్నవి. జమీందారీలలో వ్యవసాయ సౌకర్యములు లేకపోయినను యిట్టి ఘోరశిస్తు లుండుట చాల అవినీతికరము. కాబట్టి దీనిని పునఃపరిశీలించి న్యాయమగు శిస్తులు నిర్ణయము గావించవలెను.

పాట్నాయకు

జమీన్ రైతుకు జిరాయితీ హక్కు కలిగినను భూమిశిస్తు అన్యాయముగ నున్నందున ఏమిలాభము? జమీన్‌దార్లు రైతువారీ భూములశిస్తుల కంటె 5 రెట్లు హెచ్చు తీసికొనుచున్నారు. కాబట్టి రైతుకు న్యాయముగ చెందదగినదానిని గూడ లాగివేయుటలో కేవల మన్యాయము జరుగుచున్నది. మదరాసు 8 వ ఆక్టు (84 సం) మేలుచేయుటకు బదులు స్వలాభాపేక్షగల జమీందారు నిరంకుశునిగా చేసినది. రేట్లు కమ్యూటుచేసికొనుటలో ప్రక్కనగల రైత్వారీపద్ధతి నవలంబించుట లేనేలేదు.

రంగాగారు.

పోటాపోటీ శిస్తులు రైతుకు అనారోగ్యకరమని. యిట్టిశిస్తులే 1908 నాటికుండినవి. యివియే న్యాయశిస్తులని అంగీకరించబడినవి. జిరాయితీ హక్కుగల రైతుకును పోటాపోటీల శిస్తులమీద నుండు రైతుకు వ్యత్యాసములేదు. ఆ నాటికి పోటాపోటీశిస్తే జిరాయితీ రైతు కట్టవలసినశిస్తుగా మారినది. యిది కేవల మన్యాయము. బొబ్బిలి సంస్థానంలో 20 బస్తాలు ఒక యకరమ్ భూమికి యివ్వవలెను. 60 రూ వెంకటగిరిలో యివ్వవలెను. బొబ్బిలిలో కాలువనీటిని పారించినభూములకు 8రు రూ చెరువునీటిని పెట్టితే 17. యీఘోరము సహించవలెను. సర్కారుకు రైత్వారీరైతు ఎంత చెల్లించునో అంతయే జమీందారుకు కూడ రాదగియున్నది కాని జమీందారీలకు ఎక్కడనైన దగ్గినున్నవాటిని హెచ్చించరాదు. ఎందువల్లనన రైత్వారీలలోకూడ కొన్నిచోట్ల అధికశిస్తులున్నవి.

రామదాసు, విశ్వనాథదాసుగార్లు

ఘోరశిస్తులకు పర్మనెంటు విధానమే కారణము. శెక్కలేమర్ కాలమునాటికి వుండిన శిస్తులన్ని న్యాయమైనవిగా తలచి యింకను ధాన్యధరలు హెచ్చిన 100 కి 12½ హెచ్చించవచ్చు ననిరి. యిది అన్యాయము. ధాన్యశిస్తులుగా మార్చబడునప్పుడు 100 కి 200 వంతున జమీందారులు హెచ్చించిరి. కమ్యుటేషన్ సూత్రములు ఎంత మాత్రము న్యాయము కలుగచేయునవిగావు. కాబట్టి జమీందార్లు మితిమీరిన శిస్తులు రాబట్టుచున్నారు.

జి. ఎస్. సుందరయ్యర్

జమీందారు తన రైతులవద్దనుండి తీసికొను శిస్తు ప్రభుత్వపు రైతివ్వదానికంటె మించరాదు. అట్లు తీసికొనుటకు జమీందారుకు హక్కులేదు. రైతు పండించుదానిలో ఎంత ఎక్కువగ తీసికొన్నను 1/4 వంతుకు మించరాదు.

బి. మునుస్వామినాయుడుగారు.

జమీందారీలలో శిస్తులను పోటాపోటీలమీద నిర్ణయించిరేగాని రైతు ఆర్థికపరిస్థితినిబట్టిగాదు. రాజభాగం తీసికొనవలెనను సూత్రప్రకారము గాదు. ఇది కేవలము అక్రమవిధానము కాబట్టి శిస్తువిధానము మార్పు చేయబడవలెను. యీలా చేసిన కొంతమంది జమీందార్ల క్షేమమునకు కూడ తగ్గించవలసివచ్చును. అటుల చేయుటకుకూడ వెనుతీయరాదు. ఏలన జమీన్ రైతును రైత్వారీ రైతుగ మార్చవలసినవిధి ప్రభుత్వము నిర్వహించవలెను.

ఎ. యస్. కుప్పుస్వామి, అడ్వకేటు

రైత్వారీ రైతుకును జమీన్ రైతుకును భేదము శిస్తువిధానములో నెంతమాత్రము పనికిరాదు. జమీన్‌దారు కేవలము శిస్తువసూలు చేయుటకు ఏర్పడ్డ ఏజెంటుగావున జమీన్ రైతుకు రైతువారీ హక్కులన్నియు చెందవలసియున్నవి. కాబట్టి మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గమువారు దీనిని న్యాయముగ పరిష్కరించవలసిన బాధ్యత కలిగి యున్నారు.

డా॥ పట్టాభిసీతారామయ్య.

మధ్యయుగమునాటి Feudal హక్కులు సంపూర్ణముగా జమీందారీ ప్రాంతములలో ప్రతిబింబించుచున్నవి. ముఖ్యముగ నెల్లూరుజిల్లాలో జమీందారులు రైతులనుపెట్టు కష్టములనుబట్టి చూడ అవియెల్లను వారి ఆత్మగౌరవమునకు లోటును తెచ్చునటులో సందియములేదు. శిస్తు విధానము చాల ఘోరముగనున్నది. ఎకరమునకు రు 18 మొదలు రు 70 వరకు తీయుచున్నారు.

తరువాత 12 వ పేజీలో చూడుడు.

జమీందారీలలో 1928 సం॥ పిమ్మట చేయబడిన శిస్తు హెచ్చింపులను గూర్చి సంజాయిషీ అతిత్వరగా కావలెను.

—(o)—

రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారు
(ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుసంఘ ప్రధానకార్యదర్శి.)

1928 సంవత్సరమునకు ఎస్టేటుల్యాండు చట్టము అమలునకువచ్చి ఇరువది సం॥ పూర్తి అయినందున, అనేక జమీందారీలలో శిస్తు హెచ్చింపు దావాలు వేలకొలది రైతులపైన దాఖలుచేయబడినవి. వెంటనే వచ్చిన ధరలతగ్గుదల ఆర్థికమాంద్యమును సరకుచేయక న్యాయాధిపతులు చట్టముయొక్క భాషను ప్రధానముగానెంచి- భావమును మరచి-పూరా డిక్రీలు కొన్నిచోట్లను, సాధనశక్తిలేనిరైతుల అమోదంతో రాజీనామాడిక్రీలను కొన్నిచోట్లను ఇచ్చిరి. పర్లాకిమిడి, ఆడవరం, బొబ్బిలి, మొదలయినవారి కొన్ని స్థలాల్లో సెటిల్‌మెంటు ప్రకరణక్రింద ఈపని జరుపబడినది. రైతుల స్థితిగతుల విధానం చట్టసవరణమాట తరువాత చూద్దాము. అధమము ఈ ఆర్థికదుస్థితిలో చేసిన జాస్తారేట్లనైనా కవూలుపరచకుండా ఈ కిర్రాణ రేటలకు నిలుపుదలచేయుట ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వమువారి ముఖ్యకర్తవ్యము. రు 75 లక్షలు రైత్వారీరైతులకు పన్ను మాఫీ చేయుచున్న ప్రభుత్వవిధానములో జమీందారు రైతులపైన ఆర్థిక దుస్థితిరోజుల్లోకూడ పెంచిన శిస్తులనుగూర్చి- "కాస్త ఆగండి" మేము విచారణచేసెదములే అనేమాట శాసనరూపకంగా అనడానికి స్థానం ఉండితీరాలి.

వైవిధ్యమైన శిస్తు జాస్తాలు చేయబడిన జమీందారీలలోని రైతులు రైతుసంఘాలు వెంటనే పూర్తి అయిన వివరములతో ఈ కార్యాలయమునకు సదరు సంజాయిషీని తొందరగా పంపకోరిక. అనగా యేసంవత్సరంలో యేవిధంగా శిస్తుజాస్తా చేయబడినది? పూర్వపురేటు యెంత హెచ్చింపబడినది? సదరు హెచ్చింపు ఇప్పుడు అమలు జరుగుచున్నదా? మీగ్రామము లేక జమీందారు మొత్తంమీద సాలుసరి హెచ్చుపన్ను మొత్తం యెంతవుండును? ఈ ప్రశ్నలకు సమాధానరూపకంగా తక్షణం నివేదికలు పంపకోరడమైనది.

ఋణవిరామ చట్టము.

—x—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము వారి ప్రకటన.

మద్రాసు ప్రభుత్వమువారిచే 28—9—37 తేది గెజెటులో రైతుల ఋణాలను తాత్కాలికముగ సంవత్సరము వరకు వసూలుచేయకుండా ఆపుదల చేయుటకుగాను చిత్తుచట్టమొకటి ప్రకటింపబడినది. ఈ చిత్తుచట్టము శాసనసభలో ఆమోదించిన తదుపరి అమలులోనికి వచ్చును.

రైతుల ఋణసమస్యను పరిష్కరించుటకు శాశ్వతమగు చట్టమును తయారుచేయునంతవరకు ఈరాష్ట్రములోని ఋణగ్రస్తులగు వ్యవసాయకులకు తాత్కాలిక సహాయము చేయుటకే యీ చట్టోద్దేశ్యమని మంత్రివర్గమువారు ప్రకటించిరి. వ్యవసాయకులనగా మద్రాసు రాష్ట్రములో "భూమివుండి, అమ్ముకొను హక్కుగలవారు" అని నిర్వచించిరి. ఈనిర్వచనమువలన వ్యవసాయకులందరకు బిల్లు వర్తింపకపోవును. ముఖ్యంగా రాష్ట్రములోని వ్యవసాయకులలో 1/3 వంతుగానున్న వ్యవసాయకూలీలు, వ్యవసాయవృత్తులపై నాధారపడి భూములేకున్న యితర జాతులవారు, యీబిల్లువలన ఏవిధమైన లాభము పొందజాలరు. వారికున్న అప్పులు చాలా స్వల్పమైనప్పటికి వారిస్థితినిబట్టి ఋణభారముచే బాధపడుచున్నారు. వారిలో అధిక సంఖ్యాకులు అప్పుల భారమువలన వడ్డీ వ్యాపారస్తులకు బానిసలుగానున్నారు. అందుచే వ్యవసాయకుల ఋణభారము తొలగించుటకు ఏర్పడ్డ యీబిల్లు వారికి వర్తించకపోయిన ప్రయోజనమేమిలేదు. కాన వ్యవసాయకుడు అనుపదమును నిర్వచించునపుడు వ్యవసాయకూలీలను, వ్యవసాయ వృత్తులపై ఆధారపడు తదితర జాతులనుకూడ వ్యవసాయకులుగా వ్యవహరించవలెను.

ఈబిల్లు రెండవక్లాజు, బి సెక్షన్ ప్రకారము తమకువచ్చు సంవత్సరిక ఆదాయములో 3/4 వంతు భూమిమీంచి వచ్చు ఆదాయముగలవారికే యీబిల్లు వర్తించును. కాని గ్రామాదులలో కొంతమంది పేదరైతులు తమకున్నభూమి ఆదాయముపై బ్రతుకజాలమియగుటచే ఇతరవృత్తుల నాధారముచేసుకొని జీవనము చేయుచున్నారు. అట్టివారిలో చాలామందికి తమకున్న భూమిపైవచ్చు ఆదాయముకన్న యితరవృత్తుల మీదనే హెచ్చు రాబడి వచ్చుచున్నది. ఇట్టివారిలో గ్రామపురోహితులు, ఉపాధ్యాయులు, చిన్నచిన్న దుకాణదారులు, కూరగాయలు, పాలు, పెరుగు, వగైరా చిన్న వ్యాపారముల మీద ఆధారపడువారు, మంగలి, చాకలి మొదలగువారు ముఖ్యులు. వీరికున్న అప్పుల విషయములో యీబిల్లు యే విధమును సహాయపడుటలేదు. అందుచే వీరికికూడ రక్షణకలుగునట్లు బిల్లు సవరింపబడవలెను.

ఈబిల్లులోని 2 వ క్లాజు 1 వ సబ్ క్లాజు సెక్షను ప్రకారము రు 400 కన్న పైన శిస్తు చెల్లించువారికి యీబిల్లు వర్తించదు. గవర్నమెంటు గ్రామాల్లోని రైతులు హెచ్చుమందికి రక్షణ కలుగుచున్నది గాని జమీందారీప్రదేశాల్లో యకరాకు రు 80 వరకు వుండుటచేతను, అట్టి చోట్లయందే బకాయిలు మెండుగా వుండుటచేతను, జమీ రైతులకు యీషరతులవలన హెచ్చుమందికి రక్షణ కలుగుటలేదు. అందుచే జమీగ్రామాలలో శిస్తును పట్టిగాక, 40 యకరములకు లోబడిన భూమి గలవారికందరికి బిల్లు వర్తించునటుల సవరణ చేయవలెను.

బిల్లులోని 8 వ సెక్షను 8 వ సబ్ సెక్షనులోని మినహాయింపులవలన కోఆపరేటివ్ బ్యాంకులలో రైతులకున్న అప్పులకు యీబిల్లు వర్తింపుటలేదు. ధరలు పడిపోవుటచేతను అప్పులభారము, కోఆపరేటివ్ బ్యాంకులలోనున్నను, సాహుకార్లదగ్గరనున్నను ఒకటేగానేవుంది. కొన్ని పరపతిసంఘాలలో 4 లేక 5 సంవత్సరాల బకాయీలు కూడ వున్నవి. కొన్నిచోట్ల 3 లేక 4 సంవత్సరాల క్రిందటనే డిక్రీలుపొంది, రైతులవలన రాబట్టుకొనలేక, వేలముకురాకుండా వున్నకేసులు కూడా చాలావున్నవి. అందుచే కోఆపరేటివ్ బ్యాంకుల అప్పుల సంబంధములోకూడ రైతులకు రక్షణ యివ్వబడవలయును.

భూస్వాములకున్న రెంటు, మక్తా బకాయిల విషయములోని మినహాయింపు రైతులకు మరింత అనర్థదాయకముగ నున్నది. హెచ్చు జమీందారీ రైతులకున్న శిస్తుబకాయీలు గత 2 లేక 3 సంవత్సరాల బకాయీలుగానే వున్నవి. లోగడ బకాయీలు జమీందార్లు మెలకువతో యికవరలోనే నిర్బంధముపై వసూలుచేసారు. హెచ్చు శిస్తులుగల ప్రదేశాలలో బకాయీలు వసూలుచేసుకొనుటకు డిక్రీలుపొంది అమలుజరుపకుండా వున్నారు. ఇట్టి పరిస్థితులలో జమీందార్లు రెండు సంవత్సరముల బకాయిలు వసూలుచేసుకొను హక్కు యీబిల్లు కల్గించుటచే దాదాపు అంత బకాయి వసూలుచేసుకొనుటకు యెట్టి ఆటంకము వుండుటలేదు. అందుచే 1936 సంవత్సరం జూలై 30 వ తేదీకి పూర్వమున్న సమస్తబకాయిలు డిక్రీలు మొదలగునవి వసూలు చేసుకొనరాదని రెంటు, మక్తా మినహాయింపులను సవరించవలయును.

విరామకాలములో, రైతులకున్న అప్పులపై వచ్చు, రెంటుబకాయీలపైనను పెరుగు వడ్డీవిషయములో యీ బిల్లుయేమీ రక్షణ రైతులకిచ్చుటలేదు. రైతులకున్న ఋణభారమును వెంటనే తొలగించుటకు పూనుకొనవలయునని, అందులకై చట్టములను తయారుచేయవలెననియు, చట్టనిర్మాణమగునంతవరకు చట్టమువలన యే లాభములను కలిగించపూనుకొంటిమో ఆలాభములను తాత్కాలికముగ మారటోరియంవలన కలుగజేసి తదుపరి తాత్కాలికలాభములను చట్టముద్వారా శాశ్వతమొనర్చవలయునని యెంతో కాలమునుండి రైతులు ఆందోళన చేయుచున్నారు. మారిటోరియం మంత్రులు ప్రకటించారనగానే రైతులు సంతోషించారు. కాని వడ్డీవిషయములో యేవిధమైన రక్షణ యివ్వకపోవుటచే మారిటోరియం వుద్దేశ్యం పోయినది. ఈనాటినుండి అప్పులభారము తొలగాలని మారటోరియం వుద్దేశ్యమైనప్పుడు వడ్డీమాఫీ గానే చెల్లిన అప్పులభారము తొలగదు. అందులో మారటోరియం మరొకసంవత్సరంవరకు పొడిగించవచ్చునని ప్రకటించుటవలన వడ్డీభాగము మరింత హెచ్చును. అప్పులభారముచే క్రుంగుచున్న రైతులకు యొకసంవత్సరం వడ్డీభారము మాటలలోలేదు. ముందురాబోవుచట్టము మారటోరియం ప్రకటించిన తేదీలగాయతు ప్రవేశపెట్టే [illegible] దిక్కురాదు కాని ఆవిధముగా జరుగునని సూచనలులేవు. అందుచే మారటోరియంకాలములో వడ్డీచెల్లరాదనిగాని, స్పష్టముగ ప్రకటించవలయును.

ఈచట్టము సమాప్తిచెందినతదుపరి సాహుకార్లు జమీందారులు రైతులకున్న లావాదేవీలలో మారటోరియంకు ముందున్న హక్కులను యథేచ్ఛగ పొందవచ్చుననియు, నష్టపరిహారములను పొందవచ్చుననియు యీబిల్లు చెప్పుచున్నది. దీనివలన కొన్ని సంకేతములు కలుగుచున్నవి. ఈ నిబంధన కేవలము నిమిత్తమాత్రమే పెట్టి చిక్కుచేయుటలేదు. కాని యీబిల్లు సమాప్తిచెందినపిదప కూడ శాశ్వతముగ పరిష్కారముచేయుటకు చట్టములు తయారుకాకపోయిన యట్టి పరిస్థితులలో వడ్డీవ్యాపారస్థులు, జమీందార్లు తమకు పూర్వమున్న హక్కులను పొందవచ్చును అనే ఈ నిబంధన యొక్క అర్థమైన, ఈ నిబంధనను పూర్తిగ తొలగించవలయునని మేముకోరుచున్నాము. అట్టిపరిస్థితులలో యింతవరకు యెట్లోఆగిన ఋణదాతలందరు అతినిర్బంధముగాను, వేగముగాను డిక్రీ నవ్వలతోసహా అప్పులను వసూలుచేయుదురు. రైతులు నిస్సహాయులైపోవుదురు. అందుచే మారటోరియం సమాప్తిచెందినవెంటనే చట్టము అమలు జరుపబడుననియు, అప్పటినుండి సమస్తవ్యవహారములు ఆచట్టనిబంధనల క్రిందనే పరిష్కారమొనర్చబడునని స్పష్టముగా ప్రకటించవలయును.

ఈబిల్లు అమలులోనికివచ్చిన తదుపరి కలుగు సమస్తచిక్కులను యెదుర్కొనుటకు ప్రభుత్వమొక అధికారవర్గమును నియమించెదరని యీబిల్లు చెప్పుచున్నది. ఈబిల్లువలన రైతులకు రైతులమధ్య వున్న అప్పులవిషయములోను రైతులకు వ్యవసాయకూలీలకు మధ్యవున్న అప్పుల విషయములలోను చిక్కులు కలుగవచ్చును. అందుచే యీవిధమైనఅప్పులనే ముఖ్యంగా యీఅధికారవర్గము సౌమ్యముగ పరిష్కారమొనర్చి తగాదాలులేకుండ చేయవలయును. ఇంకొకచిక్కు పరపతివిషయములో కలుగును. రైతులకు ప్రభుత్వముతప్ప మరెవరు అప్పులిచ్చువారుండరు. అందుచే యిదివరకన్న పరపతిసౌకర్యములు హెచ్చుచేసి యెవరెవరికి పరపతి గావలెనో జాగ్రత్తగాయుండి అధికారవర్గమే పరిశీలించవలసియుండును. ఈఅధికారవర్గము కోర్టులలో అప్పులవిషయములలో జరుగవలసిన వ్యవహారవ్యయములకూర్చి స్టాంపుఫీజులకూర్చి నిబంధనలు చేయునప్పుడు సాధ్యమైనంతవరకు కోర్టు ఫీజులు లేకుండగనే వ్యవహారములు పరిష్కారమగునట్లు యీ అధికారవర్గము చూడవలసివుండును.

రైతులకు కొంతవరకైన అప్పులబాధ తొలగించుటకు శాశ్వతచట్టము తయారుచేయుట ముఖ్యము. యెంతత్వరగ తయారై అమలులోనికివచ్చిన అంత రైతులకు క్షేమదాయకము. అందుచే పై వ్యాసములను సవరించుచు మారటోరియం వెంటనే అమలులోపెట్టి సాధ్యమైనంత త్వరలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కమీషను కోర్కెలననుసరించి ఋణపరిష్కారచట్టమును తయారుచేయవలయునని కోరుచున్నాము. ఈవిషయమై రైతుసంఘములు కాంగ్రెసు సంఘములు తగిన ఆందోళన గావించవలయును.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి,
అధ్యక్షుడు

చలసాని వాసుదేవరావు,
కార్యదర్శి.

విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు సంఘసమావేశం 17 తేది అనకాపల్లిలో జరుగునియు జిల్లావారలకి యీ పత్రిక ద్వారా ప్రకటించుచున్నయించుట ప్రత్యేకాంధ్రరాష్ట్రము, మొదలగు విషయాలు చర్చించబడునవియు ప్రధానకార్యదర్శి రామకృష్ణ పరమహంసగారు వ్రాయుచున్నారు.

మో హి ని క్రీ



చీకులేకు చింతలేకు
ఒకటే ఆనందము
నవయౌవన విలాసము!
మీకేల యీకొరత?

ఆమెకు
పూర్ణారోగ్యము!
మీకును అది కొరవడినది.

ఆరోగ్యముండిన స్త్రీకి అంతయు ఆనందమే!! గృహయాజమాన్యము, సంతానసంపద, పెద్దరికము అన్నియు ఆరోగ్యముండిన అమరగలవు.

ఆరోగ్యము— స్త్రీల ఆరోగ్యము ముఖ్యముగ గర్భకోశముయొక్క స్థితిపై నాధారపడియున్నది. గర్భమందు యెట్టిదోషములును లేకయుండిన స్త్రీకి ఆ యానందము, ఆ సౌందర్యము; ఆ నవయౌవన విలాసము, సంతానలోభ అన్నియు అమరగలవు.

అనారోగ్య దేహములు మాకని అనుల విడమవా లేరలో. అది అవసరము. మీ ఆనందము మీ అందుబాటులో నున్నది—

"లోధ్ర"
ఆరోగ్యప్రదాయిని
కేసరికుటీరం — మద్రాస్

ఏజెంట్లు:— సి. సి. సుబ్బారావు అండ్ సన్స్,
— నెల్లూరు —

మదన కామేశ్వర లేహ్యాం



ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమ మైనది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, మొదలగు వాటిని ఖండించి, ధాతువృద్ధిని కలిగించుటలో ఆమోఘమయినది. 2 డబ్బీలు చాలును.
వి. పి. 0—7—0 స్టాంపులు యుచితం.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఈశ్వర్స్
రత్నపురుష లేహ్యము.

శుక్లనష్టము, వీర్యము పలుచబడుట, నరముల బలహీనత, మలబద్ధము, స్వప్నస్ఖలనము, నత్తల్యము, నిస్సత్తువ, తగ్గించి దేహమునకు బలము, కండపుష్టి, రక్తవృద్ధి, వీర్యవృద్ధి, నరములకు బలము, ఆరోగ్యము వృద్ధిపొందించును.
20 రోజులకు సరిపడు 30 తులముల
డబ్బా రు 1—0—0. తపాలుకు రు 0—5—0.
ఈశ్వర్స్ ఫార్మసీ, పాలకొల్లు.

పిఠాపురం తుని ఎస్టేట్ల ఉద్యోగుల దౌర్జన్యము.

పిఠాపురం తుని జమీందార్లు వారలు రాజ్యాంగములను వచ్చినదిమొదలు నేటివరకు రయితుల కష్టములను విచారించుటలేదు. ముఖ్యముగా ఈ రెండు ఎస్టేటులలో జరుగుచున్న పనులు చాలా ఘోరముగావున్నవి.

పిఠాపురం యెస్టేట్లులో వుద్యోగస్తులు అనగా రెవిన్యూఇన్స్పెక్టర్లు కుమస్తాలు లంచగొండితనములు చాలా హెచ్చు పెరిగిపోవుచున్నవి. మెయాలలో కాంగ్రెస్‌వారు శాసనసభ్యులను చేర్పించే నిమిత్తం కృష్ణాపురం పీవారు మునలాయిపేట, యల్లాయిపేట, గ్రామములు వెళ్లగా అచ్చటరైతులు అనగా గొల్లలు, పల్లెవార్లు పడుచున్న బాధలను గురించి వారలు మొరలుపెట్టుచున్నారు. ఎస్టేటువారు ఆమేకల గొల్లలవద్దనుంచి మేకలక్కాంటికి సంవత్సరమునకు రు 0-2-0 అణాచొప్పున రసీదులు యిచ్చుచు మేకలక్కాంటికి రు 0-4-0 అణాలచొప్పున వసూలుచేయుచు మిగతా రెండుఅణాలు యెస్టేటువారి చిట్టాలలో జమకట్టకుండా వుద్యోగస్తులు తినివేయుచున్నారు. ఇది ఇటులుండ వుద్యోగస్తులవద్ద ఎప్పుడుఅయితే డబ్బు వారల ఖర్చులకు తగ్గునో అప్పుడు ఆగొల్లలవద్దనుంచి యిదివరలో వసూలు సంవత్సరమునకు చేసినను తిరిగి సంవత్సరములో 4,5 సార్లు వసూలు చేయుచు ఆమేకలను హింసించుచున్నారు. ఆగొల్లలో వక్కరైనను చదువుకొనకపోవుటచే రసీదులలో ఏమి వ్రాసిరో తెలుసుకొనలేకుండా వున్నారు. పైరెండు గ్రామములకు గ్రామకంఠం లేకుండా వుండుటచే వార్లు కదలిన రాజాగారి భూములలోకి వచ్చెదరని నెపముచే జరిమానాలు విధించుచున్నారు. తొండంగిగ్రామములో అందరు కాంగ్రెస్ మెంబర్లుగా చేరుటచే ఇదివరకు రాజాగారి వుద్యోగస్తులకువున్న పలుకుబడి పోవుచున్నదనే యీర్ష్యచే రైతులను పన్నులకొరకు బాధించుచూ పశువులను ఇతరచరాస్తులను జప్తులుచేసి వేలములు వేయుటకు ప్రయత్నించుచున్నారు. మారటోరియము బిల్లు ఆగుటతోనే భూములను S. I. S. పెట్టి వేలములు వేయించుచున్నారు గాన యిప్పట్లో వేలములు ఆపుట అవసరము. మా తొండంగిగ్రామంలో గ్రామ ఎస్టేటు కరణము 2. రెవిన్యూఇనస్పెక్టరు ఇంకా ఎస్టేటు చిన్నవుద్యోగస్తులు ఏకమై రైతులవద్ద గతసంవత్సర బాలూకు సిస్తు గతసంవత్సరమే వసూలుచేసి చిట్టాలో జమకట్టకుండా యీసంవత్సరము అనగా గత సెప్టెంబరు నెలలో కొంతమంది రైతులకు రసీదులు ఇచ్చినమాట నిజమేనా? ఇంకా కొంతమంది రైతులవద్ద కిస్తులు వసూలు చేసి ఇంతవరకు రసీదులు లేవు. చెరువులు నిండినను ఈనాములు వగైరా నీటివిషయములు ఏమిన్ని రైతులకు హక్కులేకుండా రెవిన్యూఇనస్పెక్టరు అధికారములోవున్నవి. చెరువుక్రింద బుడమ చేనులు వగైరాలు ఎండిపోవుచుంటే చెరువులో కొద్దినీరు మాత్రమే వుంటే పాటుఅధికారము గల రైతులు యెవరైనంది తప్పుకొని వక అసామి చేను తడుపుటకు తప్పకుంటే, యీఇనస్పెక్టరు అడ్డుపెట్టి, [illegible]లను పాపలావేయించి తనను లంచము [illegible] చెరువు మరము తీయుటను చెప్పినను [illegible] ఇటువంటి అక్రమములు [illegible] పైఅధికారులకు [illegible] ఖలాచేయుచున్నారు. [illegible] ఇన్స్పెక్టరుగానే రాజాగారివల్ల [illegible] చలాలు నుమంచే [illegible] రెవిన్యూఇనస్పెక్టరే రాజాగారని భ్రమపడుచున్నారు.

కాలువలు చెరువులు మరమ్మతులు చేయక పోవుటయేగాకుండా రైతు వ్యవసాయమునకు పనికివచ్చే చెట్లు వగైరాల కొట్టుకొనుటకు రైతుకు హక్కులేదు.

తొండంగిగ్రామంలో జగ్గరాచెర్వు అనే చెర్వు క్రింద వరిపొలములో రావిచెట్టు గాలి వర్షమునకు పడిపోగా ఆచెట్టును కూలీలు వగైరావారలు కట్టెపుల్లలనిమిత్తం వాడుకొనుటకు వుపయోగించుకొనుచుండ రాతుకామరాజు అనే కూలీసోదరుడు పుల్లలనిమిత్తం ఆరావిచెట్టుదారిని రాగా రెవిన్యూఇనస్పెక్టరు అపోదరుని వద్దనున్న కావిడి బద్దలు రెండు తీసుకొని దానినిమిత్తం లంచం పూర్తిగా యిస్తేనేగాని కావిడిబద్దలు ఇవ్వనని దౌర్జన్యవిధముగా కొట్టబోయినాడట. యీవిధముగా ప్రభుత్వమును చలాయిస్తూవున్నాడు ఇనస్పెక్టరు. పాపము ఆకూలీసోదరుడు పుల్లలు కొట్టుకొని అమ్ముకొని జీవించేవానివద్ద యీవిధముగా లంచముగోనుట ఎంతహాస్యాస్పదము. ఆలోచించండి. వక్కొటేమిటి ఇదేవిధముగా తుని జమీందారు పిఠాపురం జమీందారుగార్ల వుద్యోగస్తులు ప్రభుత్వమును చలాయించుచున్నారు.

ఒకవిలేఖరి.

నల్లమల కొండలు- కౌన్సిలులో ప్రశ్నలు

నెల్లూరుజిల్లా లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుడు శ్రీయుతు సుబ్బరామిరెడ్డిగారు నల్లమల కొండలలో పశువుల మేపునుగురించి వేసిన ప్రశ్నలకు క్రింది విధముగ ప్రభుత్వమువారిచే జవాబు యివ్వబడెను.

(1) ప్ర:- నల్లమల్లె కొండలలో 1935-36, 1936-37 సంగలో నెల్లూరుజిల్లా పశువులు ఎన్ని మేపుకు పంపబడినవి?

జ:- నల్లమల కొండలు నాలుగు ఫారెస్టు డివిజనులలోవున్నవి. అవి (1) కర్నూలు (2) దక్షిణము (3) పడమర (4) ఉత్తరము. కడప డివిజనులు. కర్నూలు డివిజనులో నెల్లూరు పశువులకు ప్రత్యేకమైన లెఖలు వుంచబడుటలేదు. మిగత 3 డివిజనులలో మేసిన పశువుల సంఖ్య క్రింది విధముగ నున్నది.

1935—36 ... 6968
1936—37 ... 9438

(2) ప్ర:- పుల్లరిరేటు ఎంత?

జ:- పశువుకు ఒక రూపాయి

(3) ప్ర:- 1935-36, 1936-37 సంగలలో వసూలైన పుల్లరి యెంత?

జ:- ప్రత్యేక లెఖలు పెట్టలేదుగాన కర్నూలు డివిజనులో ఎంతవసూలైనది చెప్ప వీలులేదు. మిగత మూడుడివిజనులలో వసూలైన మొత్తములు క్రింద తెలుపబడినవి.

1935—36 ... రు 6968
1936—37 ... రు 9438

(4) ప్ర:- పుల్లరిరేటును తగ్గించమని నెల్లూరుజిల్లా రైతులు ప్రభుత్వమునకు పిటిషనులుగాని మెమోరాండములుగాని పంపుకొనియుండిరా?

జ:- పంపుకొనియుండిరి.

(5) ప్ర:- ఈ విషయంలో ప్రభుత్వంవారు అవలంబింపదలచిన చర్యయేమి?

జ:- ప్రభుత్వంవారు యేమియుచేయ ఉద్దేశించలేదు.

గుంటూరు జిల్లా రైతుసంఘ సమావేశము.

8 తేదీన రైతుసంఘ సమావేశము జరిగి క్రింది తీర్మానములు గావించబడెను.

కాంగ్రెసు పార్టీవారు మితవాదపార్టీవారు, చాలకాలమునుండిఆంధ్రరాష్ట్రమును గురించి తీవ్రమైన ఆందోళన జరుపుచు, కాంగ్రెసుపార్టీవారు అధికసంఖ్యాకులుగా, అసెంబ్లీ సభ్యులుగావుండి, అధికారములోనున్న రోజులలో, సదరు ఆంధ్ర రాష్ట్రమునుగురించి ఎసెంబ్లీమెంబర్లు మూకీభావమును వహించుట, చాల శోచనీయకరము? యీ సభవారు తీర్మానించుచూ రాబోవు, ఎసెంబ్లీ సమావేశములోనైనను, తప్పక సదరు తీర్మానమును, ప్రవేశపెట్టుటకు, ఎసెంబ్లీసభ్యులను కోరడమైనది.

2. బాట్లివాలా అరెస్టును గర్హించుచూ, సత్వరములో వారిని విడుదలచేయవలెనని, ప్రభుత్వమువారిని కోరిరి.

3. మారటోరియమును, గజెట్‌లో ప్రచురించి దానిని శాసనముచేయుటకు కాలయాపన చేయుచున్నందున, షావుకార్లు, తొందరపడి డిక్రీలు, అమలుజరుపుచూ చాలమంది వ్యవసాయదార్లకు సదరు మారటోరియంవలన రాబోవు లాభమును, భంగపరచుచున్నారు. కాబట్టి నెలాఖరులోగా, ఎసెంబ్లీకి ప్రత్యేకముగా సమావేశపడి సదరు మారిటోరియమును, శాసనము చేయించుట చాలముఖ్యము, అవసరమని, యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించుచున్నారు.

గజెటులో ప్రచురణకాబడి మారిటోరియం చట్టమును ప్రభుత్వమువారు, కేవలము కుటుంబపోషణ నిమిత్తము అవలంబించు ఇతరవృత్తులకు ప్రాముఖ్యము యివ్వకుండా పెద్ద చిన్న వివక్షత తెలుపకుండా అత్యంతావసరమని కోరుతూ, తీర్మానించిరి.

4. శిస్తు రిమీషనుపట్ల వివిధరాష్ట్రములలో, కిస్తుల కనుగు శాసనములకు రెమీషనులకు సదరు రాష్ట్రప్రభుత్వములవారి నభినందించుచూ, శిస్తురిమీషన్ విషయములలో వ్యవసాయముపట్ల మద్రాసు ప్రభుత్వమువారి ఉదాసీనభావము యీ సభవారు యెంతయు గర్హించుచూ మెట్ట మాగాణి అనె వివక్షణలేకుండా 100 కి రు 50 లు రెమీషన్ నొసగుట అత్యంతావసరమని యీ సభవారు తీర్మానించుచున్నారు.

5 అటవీపరిపాలన కనుమగు, శాసనముల సత్వరను కల్పించుట కెంతయేని అవసరముకలదనియూ, ప్రత్యేకముగా పశువుల మేపుకొనుటకు వ్యవసాయమునకు పనికివచ్చు కర్రలను కొట్టుకొనుటకు చెరువులను వుపయోగించు ఆకులు తెచ్చుకొనుటకు, కవసరమగు, శాసనములు, కల్పించుట, అవసరమని, ప్రభుత్వమువారిని కోరిరి.

6. క్రొత్తగా మాగాణిపై విధించబోవు రు 25 ల నజరానాలు చాలఅక్రమమని యీసభవారు ప్రభుత్వమువారిని. గర్హించుచూ సదరు రు 25 ల నజరానాలు తీసివేయవలెనని, ప్రభుత్వమువారిని కోరిరి.

విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు సంఘ సమావేశము తే 17 వ పల్లిలో జరుగునదియు జిల్లారాజకీయసభ జరుగుటకు ప్రదేశము నిర్ణయించుట ప్రత్యేకఆంధ్రరాష్ట్రము, మొదలగు విషయాలు చర్చించబడును యీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణపరమహంసగారు వ్రాయుచున్నారు.



జీరక్ భార్

అజీర్ణం, అరుచి, వాంతులు, శూల, జ్వరం, కలతిరుగుట, నోట నీరూరుట, పైత్యవికారముల తక్షణం నిలుపును, వైద్యులచే పొగడ్తగాంచినది రుచిగానుండును. వెల రు 0-4-0.

జీరక్ భార్ ఆఫీసు, తిరుపతి.

అన్ని మందులషాపులలో దొరకును.

"తెలుగులా" బుక్కులు.

ఎస్టేటుల్యాండు ఆక్టు (యీనాములఆక్టు) దావాలు, పిటిషనులు, కాలము, తెలుగు పెద్దూళ్లల్లో చేర్పు-	1-4-0
ఋణపరిష్కార చట్టము కొత్తఆక్టు	0-5-0
మోటారుబండ్ల చట్టము	0-6-0
గ్రామకోర్టుల చట్టము 1937 వరకు సవరణలు సివిల్ క్రిమినల్ చేర్పు-	0-8-0
రిజిస్ట్రేషన్ ఆక్టు-	0-12-0
హిందూలా సారాంశము-	0-8-0
ఆస్తిట్రాన్స్ఫర్ చట్టము-	0-8-0
ఫ్యాక్టరీ ఆక్టు-	1-0-0
సివిల్ ప్రొసీజరుకోడు (1937 సం॥ సవరణ షెడ్యూలతో 600 లు-	3-8-0

తెలుగులా రిపోర్టులు ప్రతినెల 1, 15, తేదు లయందు బుక్కులుగా వెలువడును. అన్నిహై కోర్టులు ప్రీవికౌన్సిలు తీర్పులు, కొత్తఆక్టులు జి. ఓ. లు ప్రకటించబడుచుండును.

సంవత్సరచందా 8-0-0

మేనేజరు,
తెలుగు లాజర్నలు ఆఫీసు, నెల్లూరు.

ఉచితం! సవా సంజీవి. ఉచితం!!

ఇది కొరుకు చురుకు ఒట్టుటు సుఖసంకటవు వ్యాధులను హరించుటయేగాక మహాకుష్టువులను హరించుటలో రామబాణం వంటిది. పోస్టు కర్చు 0—2—0 అణా బిళ్లలు పంపవలెను.

యన్. వి. శాస్త్రి అండు కో.,
ముప్పవరం, కొరిశపాడుపోస్టు.
నెల్లూరు జిల్లా.

గ్యారంటీ గ్యారంటీ

సంగీత పాఠకులు

డ్రామా యాక్టర్లు సేవింపదగిన

గంధర్వ కిన్నర

స్వరామృతం.

గానకళ వభివృద్ధికి తెచ్చుటయందీ మందు అమృతతుల్యం, ఆశిత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని బొంగురుగొంతుక కలవారి పాలిటి కల్పనమై ఆశ్చర్యకర్యమగు కోకిలస్వరమును నొసంగుటయందు దీనికిదియేసాటి. వేయేల ఇదివాడిచూచి ధన్యులగుడు. గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజి ప్రత్యేకం)

గ్రాణీ అండ్ కో, అల్లీపురం
పోస్టు ఆర్. యన్.

వెంకటగిరి రాజాగారి పట్టాభిషేకం.

శ్రీ రాజా సర్వజ్ఞ కుమార కృష్ణయాచేంద్రులవారి పట్టాభిషేకోత్సవం.

14 తేది అతివైభవంగా జరుపబడినది

(మా ప్రత్యేక విలేఖరి.)

వెంకటగిరిటవున్: 14-10-37:—

శ్రీరాజా సర్వజ్ఞ కుమార కృష్ణయాచేంద్ర బహదరుగారి ఇన్ స్టలేషన్ (పట్టాభిషేకం) ఈ దినం పగలు 12 గంటలకు అత్యంత వైభవంగా జరుపబడినది.

పట్టాభిషేకస్థలం.

ఇంద్రమహలు ఆవరణ మధ్యమందు వేదికలో పట్టాభిషేకోత్సవం జరుపబడింది. చుట్టు రత్నకంబళ్లుపరచి మంటప మధ్యభాగంలో సింహాసనం ప్రతిష్ఠింపబడెను. పక్కన పవిత్ర నదీతోయముల, సముద్రజలముల కలశములుంచబడెను. రాజబంధువులకు ప్రత్యేక గదు లమర్చబడెను.

అలంకరించిన పెద్దలు.

శ్రీ బొబ్బిలిరాజా, సి. ఆర్. రెడ్డి, రా॥సా॥ పానగా గోవిందురెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డిగార్లును, పానగల్ రాజా పార్థసారధి నాయనింగారును, జిల్లాకలెక్టరు ఖాన్ ॥ బ॥ హుమాయూన్ సాహెబ్ గారును, జిల్లా పోలీసు సూపరింటు ఇతర వుద్యోగులును ఉచితాసనముల నలంకరించిరి. ఏర్పాట్లన్నియు మహారాజ్ కుమార్ గారిచే జరుపబడుచుండెను.

రాజాగారి డ్రస్సు

ఆకుపచ్చ నగిషీ పనితనముగల కోటును తోడు కొని రత్నమయ తెల్లని కిరీటమును ధరించి యుండిరి.

ప్రేక్షకులు.

సుమారు 20 వేలమంది ప్రజలు పట్టాభిషేకోత్సవమును చూచుటకువచ్చి చుట్టుప్రక్కల, వెలుపల యుండిరి.

పట్టాభిషేకము.

ఘనపాఠి, పురోహితులు, సంస్థాన ఆచార మర్యాదలతో, శాస్త్రోక్తంగా, పవిత్రనదీ, సముద్రోదకములచే రాజాగారికి అభిషేకము చేసిరి. అంతట బొబ్బిలిరాజాగారిచే తనఎదురుగా నుంచబడిన ఖడ్గమును (స్వోర్డు) ఎత్తి రాజాసాహెబుగారి చేతికి అందివ్వబడెను. (కరతాళధ్వనులు) అపుడు కలెక్టరువారు 8-10-37 తేదిన ఉదకమండలము నుండి గవర్నరుగారు పంపిన కిల్లతును చదివి రాజాసాహెబ్కు సమర్పించిరి.

కలెక్టరువారు మద్రాసు ప్రభుత్వ పక్షమున వెంకటగిరి సంస్థానంవారి రాజభక్తిని ప్రశంసిస్తూ ఉపన్యసించిరి.

కలెక్టరువారి ఉపన్యాసం.

"రివిన్యూబోర్డు ప్రధానసభ్యుడు హాల్ దొరగారు సంస్థానమర్యాద ననుసరించి లాంచనదుస్తుల నుయిచ్చువిషయమున శ్రద్ధవహించి ప్రత్యేకంగా ఒకమనిషిద్వారా పంపినారు. వెంకటగిరి చరిత్రలో ఇది ఒకముఖ్యమైనదినము. రాజాసాహెబుగారు మద్రాసు శాసనసభ్యుడుగను, చాలకాలము జిల్లాబోర్డు అధ్యక్షులుగనుండి పరిపాలనానుభవము గడించియున్నందున తన పూర్వీకులకంటే ఎక్కువ అదృష్టవంతులని కలెక్టరుగారు చెప్పుచు కిల్లతు బహూకరించిరి.

రాజాగారి జవాబు.

"ప్రజలను తృప్తిపరచుచు సంస్థాన సాంప్రదాయానుసారం పూర్వీకులు నిర్విఘ్నముగ పరిపాలించు విధమున శక్తివంచన లేక పరిపాలించెదను. మన చక్రవర్తికిని, మాతృదేశమునకును సేవచేయుశక్తిని ప్రసాదింపుమని భగవంతుని వేడుచున్నాను అని నుడివిరి."

రాజాసాహెబుగారు పట్టపుఏనుగను, గుఱ్ఱమును పూజించిరి. బ్రాహ్మణముత్తైదువులు మంగళహారతులు పట్టిరి.

తీర్థములు—తంతెలు.

కంచి, తిరుపతి, పుష్పగిరి, కాళహస్తినుండి తీర్థప్రసాదములు పంపబడెను. గా॥ బెజవాడ గోపాలురెడ్డి, శరభారెడ్డి, సర్. కె. రెడ్డి నాయుడు, సర్. ఉస్మాన్, వి. రామదాసుపంతులు, ధర్బాంగ మహారాజా, తిరువాన్కూరు మహారాజు, పిఠాపురం మహారాజా, సర్. అల్లాడి కృష్ణస్వామయ్యగార్లు పట్టాభిషేకమునకు రాజాలనందులకు చిరాల్లమ, జయప్రదముగ జరుగుటకుల ఆశించుచు తంతెలను పంపిరి.

ఇంతటితో పట్టాభిషేక కార్యకలాపము పూర్తికాబడినది.

పట్టాభిషేకగౌరవముగ ఏర్పరచబడిన పోలో వినోదమునకు ముఖ్యాతిథులు వెళ్లిరి.

జమీన్ రైతు విలేఖరిని వెడలనంపుట.

నేను వెంకటగిరి రైల్వేస్టేషనులో 14 తేది వుదయం 8 గంటలకు రైలు దిగగనే అచ్చట వచ్చియుండిన సి. రాజగోపాలుగారిని నేను, ఆంధ్రపత్రికా విలేఖరి కొట్రా ఆదిశేషయ్యగారు, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యముగారు, పత్రికా విలేఖరులకు ప్యాసులు యిచ్చుపద్ధతి యేమైనా వుందాయని అడిగితిమి. "మీరేపత్రికా విలేఖరులు" అని నన్ను అడుగగా "జమీన్ రైతు" పత్రికా విలేఖరినని చెప్పితిని జమీన్ రైతు పత్రికా విలేఖరిని రానివ్వరేమోనని నవ్వుచూ, విలేఖరుల యేర్పాట్లు తనకు తెలియదనియు, ప్యాసుయిచ్చు పద్ధతిగూడా వుందోలేదో తనకు తెలియదనియు, చెప్పి ఆఫీసుకు పోయి కనుక్కొమ్మని చెప్పెను. మేము ముగ్గురము ఒకే బండిలో చేరుగా వెంకటగిరి ఎస్టేటు వకీలుగారును, పట్టాభిషేక కార్యకలాపంలో నిమగ్నులైయుండిన విగ్రహం వేదాంతాచారిగారి యింటికి వెళ్లి విలేఖరులకు ప్యాసులు యిచ్చుపద్ధతి వున్నయెడల మాకుగూడా యివ్వమని అడిగితిమి. అటువంటి పద్ధతి యేమియు లేదనియు, మాకు స్థలము యేర్పాటునకు అవసర యేర్పాట్లు చేసెదననియు చెప్పిరి. వారింటిదగ్గరగ హిందూ, మెయిలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికావిలేఖరులకు యిచ్చిన బసలో మమ్ములనుగూడ వుండమనిరి. మా ముగ్గురికి కాఫీయిచ్చిరి. భోజనమునకు అక్కడనే వుండమనిరి.

పట్టాభిషేక సందర్భమున తీయబడు ఫోటోల కాపీలు జమీన్ రైతు పత్రికలో ప్రకటనార్థమై కావలెనని వేదాంతాచారిగారితో చెప్పగామద్రాసు నుండిఫోటోతీయుటకు వచ్చియున్నారనియు, వారితో మాట్లాడమనియు చెప్పిరి. వేదాంతాచారిగారి యింటివద్ద కపాలాలో మూర్నోరి మాట్లాడుకొను చుండగనే కొంతసేపటికి శ్రీ. రంగస్వామినాయుడుగారు (ఎస్టేటు డెవలప్‌మెంటు సలహాదారు) అచ్చటికివచ్చి హిందూ, మెయిల్ విలేఖరులను కారులో తీసుకొనివెళ్లిరి. ముందురోజు కలెక్టరుగారు రాజాగారికి లాంచన దుస్తులను బహూకరించినపుడు గావించిన వుపన్యాసము, రాజాసాహెబుగారు యిచ్చిన జవాబు కాపీ కావలెనని నేను నాయుడుగారిని అడిగితిని. మీరే పత్రికా విలేఖరులని నన్నడుగగా జమీన్ రైతు విలేఖరినని చెప్పితిని. హిందూహోండు తీసుకొనువారలు ఎవరును లేనందున వుపన్యాసములు వ్రాయబడలేదనియు, హిందూ, మెయిల్ విలేఖరులకు ఆ వుపన్యాసముల విషయమును చెప్పి పంపెదననియు, వారిద్వారా తెలుసుకొమ్మనమని లేచిరి. ప్రత్యేక సంచికను కూడావేయ నాలోచించితిమని కూడా వేదాంతాచారి, నాయుడుగారలతో చెప్పితిని.

11½ గంటలకు వేదాంతాచారిగారి ఇంటియందు భోజనముచేసుకొని, నేను, హిందూ, మెయిల్ యిండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్ర పత్రికా విలేఖరులము, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యము మా బసనుండి వేదాంతాచారిగారు యేర్పాటు చేసిన కారులో మహలునకు వెళ్లితిమి. మేము వెళ్లునప్పటికి పట్టాభిషేక కార్యక్రమము ఆరంభింపబడియుండెను.

మందిరముమీదకొన్ని అడుగులు వెళ్లగా అచ్చట వుండిన సి. గోపాలుగారు తిరుగా నన్ను మీరేపత్రికా విలేఖరులని అడిగెను. "జమీన్ రైతు పత్రికా విలేఖరి"నని చెప్పితిని 'మీరువచ్చుటకు పర్మిషన్ వున్నదా' అని అడిగెను. వేదాంతాచారిగారు రమ్మనిరని చెప్పితిని. అచ్చటకూర్చొనియుండిన వేదాంతాచారిగారు "I did not ask him to come" (నేనురమ్మనిచెప్పలేదు) అనిచెప్పిరి. చెప్పలేదని చెప్పుచున్నారు గాన ప్లాటుఫారం మీదవుండడానికి వీలులేదని చెప్పిరి. నాకు ముందు వెళ్లిన హిందూ, మెయిలు, విలేఖరులకు యేలాటిప్రశ్నలు వేయబడలేదు. అంతట నేను ప్లాటుఫారందిగి వెళ్లిపోతిని

పి. వి. సుబ్బారావు,

జమీన్ రైతు స్వంతవిలేఖరి.

మారటోరియం.

కెల్లంపల్లి రైతులసభ

పొదిలి తాలూకా కెల్లంపల్లిలో రంకాయల పాటి పుల్లయ్య అధ్యక్షతక్రింద 11 తేది సభజరిగినది. 500 మంది రైతులు కూడిరి, సభలో ఈ క్రింది తీర్మానాలు చేయబడినవి.

(1) జమీందారు దీర్ఘకాలబాధ హెచ్చుగా నున్నది. గాన వెంటనే మారటోరియం పెట్టవలసినదనీ.

(2) రు 400 ల కిస్తుగట్టే రైతులవరకే యీమారటోరియం అన్వయించిన హెచ్చు తరము లందే జమీన్ రైతుల కందరికి ఉపయోగం లేదుగాన రు 1000 కిస్తు గట్టే రైతుల వరకు వెంచవలసిందనీ.

(3) జమీన్ రైతుల విచారణ బహిరంగంగా జరిపిన రైతులు జమీందారు బాధకు భయపడతారుగాన విచారణ రహస్యంగా జరుపవలసిందనీ.

(4) ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారి జమీన్ రైతుల కనీసపు కోర్కెల ప్రణాళికను బలపరచుచున్నామనీ,

(5) దేశమునకు, రైతు అభివృద్ధికి చాలా విరోధకారణమగు జమీందారీ పద్ధతిని పూర్తిగా తొలగించవలసినదనీ,

(6) ఆంధ్రుల సాంఘిక, ఆర్థిక, రాజకీయములకు ముఖ్యావసరమగు ఆంధ్రరాష్ట్రము వెంటనే ఏర్పరచమనీ,

(7) బాట్లీవాలా కేసు విత్ డ్రాచేయమని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుచున్నామనీ.

సభలో తీర్మానించిరి—

ఈ సభలో పంచాన్నుల వెంకటేశ్వరశర్మగారు, పింగళి వెంకటసుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించిరి.

—స్వవిలేఖరి.

వెంకటగిరి పట్టాభిషేక కార్యక్రమం.

9-10-37 ఉద శ్రీ అక్కంపేట వీరమారెల పొంగళ్లు.

10-10-37 ఉద శ్రీ వెంకటగిరి వీరమారెల పొంగళ్లు.

11-10-37 ఉద శ్రీశ్రీ రాజా సాహెబుల వారు శ్రీ వరదరాజస్వామి వారి దర్శనమునకు దయచేయుట.

12-10-37 ఉద శ్రీశ్రీ రాజాసాహెబులవారు శ్రీ కాశీవిశ్వనాథస్వామివారి దర్శనమునకు దయచేయుట.

" రాత్రి గరుడోత్సవము.

13-10-37 ఉద కలిశెలమ్మ పొంగళ్లు.

సాయం॥ 4-45 ఘంటలకు.

శ్రీశ్రీ రాజాసాహెబులవారికి కలెక్టరు దొరవారు కిల్లతు మర్యాదలను దర్బారు హాలులో చేయుట.

రాత్రి 9-45 ఘం॥కు నాటకశాలలో ప్రమీలార్జునీయము డ్రామా.

14-10-37 గురువారము పగలు 12 ఘంటలకు.

పట్టాభిషేక మహోత్సవము.

సాయంకాలం 5 ఘంటలకు శ్రీశ్రీ రాజాసాహెబులవారు కలెక్టరువారికడ్డకు వెళ్లుట.

6 ఘంటలకు అంబారి స్వారీ.

రాత్రి 9 ఘంటలకు శ్రీ కాశీ విశ్వనాథస్వామి వారి నందిసేవ.

15-10-37 శుక్రవారము సాయంకాలము 3 మొదలు 4 ఘంటలవరకు

ఆడ్రసులు తీసుకొనుట (దర్బారుహాలు)

5 మొదలు 6 ఘంటలవరకు

గోషా ఆసుపత్రి మైదానములో పందెములు.

16-10-37

ఉద॥ 7-30 ఘం॥ సిపాయిల పెరేడు.

సాయం॥ 3 ఘం॥ దర్బారుహాలులో నజర్లు కచ్చేరి.

5 ఘం॥ గోషా ఆసుపత్రి మైదానములో పందెములు.

జమీన్ రైతు

15—10—37.

మారుటోరియం.

మారుటోరియాన్ని గూర్చి జమిందారీ సంఘాధ్యక్షుడు వెంకటగిరి రాజాగారుచేసిన ప్రకటన స్థలాంతరమున కానవగును. అసంఘపక్షాన ఈ బిల్లును ఆక్షేపిస్తూ ఒక విజ్ఞప్తిని మంత్రులకు సమర్పించినట్లు గూడా ప్రకటనవలన తెలుస్తున్నది.

"ఇప్పుడు కొందరు భూస్వాములు యీ బిల్లువలన భీతావహం చెంది శిస్తు బాకీలను వసూలుచేయుటకు విశేషప్రయత్నము చేసెదరని కొందరు భీతిల్లుచున్నారు. కాని భూస్వాములెవరును అటుల త్వరపడి ఏలాంటిచర్యకు గడంగ కూడదనియు, మామూలు విధముగనే వసూలు చేసుకొనవలెననియు నామనవి." అని రాజాగారి ప్రకటనలో నున్నది. కాని తన రాజ్యంలో యిట్టి విధానము అవలంబింపబడుచున్నదా అని విచారించిన విషయము తెలియగలదు!?

వెంకటగిరి ఎస్టేటువారు నెల్లూరు సివిల్ కోర్టునుండి 18 అరెస్టు వారంట్లు నిన్న మొన్న తీసుకపోయినట్లు తెలుస్తున్నది. ఇది నిజంగా మారుటోరియాసికి భీతిల్లిచేసిన వక్రమార్గంకాదా? తమకా భీతిలేకుంటే ఎందుకు స్థిరాస్థిమీద పోరాదు. అమానుషమైన అరెస్టువారంట్లా? అందులో శుభమస్తని నేయు పట్టాభిషేక కాలమందా యీ దుంన్యాయం.

మరొక సాదృశ్యంచూడుడు. యీ వెంకటగిరి ఎస్టేటువారే గూడూరు కోర్టులో చరాస్థిజప్తి వారంట్లు జూలైలో షుమారు 40, ఆగస్టులో 25, సెప్టంబరులో 70, అక్టోబరులో 150 వెలువరచియున్నారు. జూలై, ఆగష్టు, శెప్టంబరు, మూడు నెలల్లోపెట్టిన వారంట్లు 135 అయితే ఒక్క అక్టోబరులోనే 150 వారంట్లు పెట్టియున్నారు. స్థిరాస్థివారంట్లు శెప్టంబరులో 80 ఉంటే అక్టోబరులో 55 కుతగ్గినవి. దీన్నిబట్టి ఏమి తెలుస్తుంది? మారుటోరియం భయంతో స్థిరాస్థివారంట్లు తగ్గించి, చరాస్థివారంట్లు పెంచి త్వరగా వసూలుకు ప్రయత్నిస్తున్నారని అర్థంకావడంలేదా? ఈనెలలోపెట్టిన వారంట్లలో హెచ్చుభాగం ఎమర్జంటు బట్టాలు కట్టినవిగానే ఉన్నవి. అంటే త్వరగా అమలుపరచడానికి యత్నం.

ఇవిగాక 5,6, వాదల వారంటు దరఖాస్తులు దాఖలైనట్లు గూడా తెలుస్తున్నది. కాబట్టి యివన్నీ మారుటోరియం భయంతో పెట్టబడిన వారంట్లుగాని అన్యంగాదు.

వెంకటగిరిరాజాగారి ప్రకటన ఎంత న్యాయంగా, ఎంతశిష్టంగా, ఎంతనున్నగా ఉందో? చర్యలు ఎంత కఠినంగా ఉన్నవో పాఠకలోకం గమనించవలెను.

ఈప్రకటనలు లోకానికి, మంత్రిపుంగవులకు కనుకప్పటడానికి, తమవారికి హెచ్చరికనివ్వడానికిన్నీ చేసేవిగా కనుపడుతున్నవిగాని యదార్థంగా జరగడానికి చేసేవికావు.

ఈ సాదృశ్యాలబట్టిచూస్తే ఈమారుటోరియం ప్రవేశపెట్టి వెనక్కు లాగినందువల్ల ఎన్నోకొంపలు కూలుతున్నవని తెలుసుకోవచ్చు.

ప్రధానమంత్రిగారు ఇంతటనైనా దయయుంచి వెంటనే మారుటోరియం రైతులుకోరిన సవరణలతో ప్రవేశపెట్టి బిల్లు ప్రకటించిన తేదీలగాయతు అమల్లోకి వచ్చేట్లు చేయవలెనని ప్రార్థన.

అన్నిరివిన్యూకోర్టుల నుండియు, సివిలుకోర్టులనుండియు, లెక్కలు తెప్పించిచూచినయెడల మారుటోరియం ఆపినందువల్ల ఎంతఅనర్థండుండేదిన్నీ, బోధపడుతుంది. ఇంతటనైనా ఆలస్యంచేయ కూడదని మాప్రార్థన.

పట్టాభిషేకము- మా విలేఖరికి ప్రవేశమివ్వకుండుట.

మాస్వంతవిలేఖరిని వెంకటగిరి పట్టాభిషేకోత్సవ విషయాలలో స్వయముగా రిపోర్టుచేయుటకు పంపితిమి. పట్టాభిషేక ప్రదేశానికి తక్కిన విలేఖరులతోపాటు తోడుకొనిపోయి అక్కడ అనుమతింపక వెడలనంపుట రాజాగారి గౌరవప్రతిష్టలకే భంగకరమని తలచెదము. సభ్యప్రపంచనాగరికత నెరిగిన రాజాగారు దీనికెట్లు తలయూచారో చిత్రంగా ఉంది. అభిప్రాయభేదాలున్న పత్రికలను వ్యక్తిద్వేషాలతో విలోకించడం సంకుచిత స్వభావనిదర్శనం. ఇకనైనను జమీందార్లకు విశాలదృష్టిని భగవంతుడు ప్రసాదించుగాక.

ఏమిటీదౌర్జన్యం?

కనిగిరివాస్తవ్యుడు శేషపాచ్చామిదర్య వాలిపల్లెకు పోతుండగా తిమ్మారెడ్డిపల్లెవాసులు తగువుపెట్టుకొని ఘోరదౌర్జన్యప్రయోగం చేశారని వర్తమానం— అధికార్లు దీని యదార్థం విచారింతురుగాక.

—పౌరుడు.

మారుటోరియం బిల్లు.

భూస్వాములకు వెంకటగిరి రాజాగారి విజ్ఞప్తి

మద్రాసు భూస్వాముల సంఘాధ్యక్షుడగు వెంకటగిరిరాజాగారు భూస్వాములకు క్రిందివిజ్ఞప్తిని యీనెల 7 తేది గావించెను.

"మద్రాసు ప్రభుత్వమువారు అసెంబ్లీలో ప్రవేశపెట్టి మరల ఆపుదలచేయబడిన మారుటోరియం బిల్లువిషయం అందరికి తెలిసియే యున్నది. ఈబిల్లువలన 1938 జూన్ 30 తేదికి పూర్వము యేర్పడియుండు శిస్తుబాకీల విషయమై రైతుల ఋణగ్రస్తతకు యీబిల్లుగలవ అంతరాయము కలుగుచున్నది. మద్రాసుభూస్వాముల అసోసియేషన్ తరపున యీబిల్లును ఆక్షేపించుచు ఒక మెమోరాండమును సమర్పించితిమి. ఇప్పుడు కొందరు భూస్వాములు యీబిల్లువల్ల భీతావహము చెంది శిస్తుబాకీలను వసూలుచేయుటకు విశేషప్రయత్నము చేసెదరని కొందరు భీతిల్లుచున్నారు. కాని భూస్వాములెవరును అటుల త్వరపడి యేలాటి చర్యకు గడంగకూడదనియు, మామూలువిధముగనే వసూలు చేసుకొనవలెననియు నామనవి. త్వరలోనే ఋణగ్రస్తతగురించి ఒక సమగ్రమైన విధానము అవలంబించబడునని ప్రభుత్వమువారు ప్రకటించియున్నారు దీనినిబట్టి రైతులు యేలాటి అపోహలు పెట్టుకొని శిస్తుకట్టుట మానక తమ ధర్మమును నెరవేర్చి శిస్తులు సక్రమంగా చెల్లించెదరని నాఆశయము.

ఋణపరిష్కార సమస్య చాలచిక్కులతో కూడుకొన్నది. ఇది జయప్రదంగా పరిష్కారం కావాలంటే నిష్పాక్షికమైన దృక్పథంతో వర్గ వివక్షతలేకుండా, దయాపూరితమగు హృదయంతో ఆలోచింపబడగలెను. ఋణగ్రస్తుల పట్ల ఎక్కువ అభిమానం దయాదాక్షిణ్యము చూపవలెనని తలచినచో అది వారికే హానికరముగనుండ గలదు. ఋణదాతలుకూడ అమానుషంగా మెలిగనలకలె ప్రవర్తించుటకు పూనుకొను పరిస్థితులు యేర్పడడంకూడా బాగుండదు. మారుటోరియం బిల్లువలన ఋణదాతలయందు అనవసర నిస్పృహ కలుగగలదు. ఋణగ్రస్తులకులేనిపోని ఆశలు కల్గవచ్చును. ఇందువలన అనేకయిబ్బందులు కలుగవచ్చును. కాన అన్నివర్గములవారికి యేలాటి యిబ్బంది కలుగకుండావుండాలంటే ప్రభుత్వంవారు బిల్లును ప్రవేశపెట్టడం అత్యవసరం.

నెల్లూరు చోరత్వం

నెల్లూరు టవునులో దొంగలు ప్రతిరాత్రి రిహార్సల్సు చేస్తున్నారు బహిరంగ వీధుల్లో.

"పోలీస్ పోలీస్ వివాదేన
చోరరాజ్యం ప్రవేశ్యతే"

అన్నట్టున్నది ఈ చిత్రకథా విధానం. మునిలాల్ గారూ! ఈదేవి నవరాత్రోత్సవ సందర్భంలో దొంగల పర్యారేమైనా విస్తారా ఏమిటి?

కాంగ్రెస్ విజిలెన్సు కమిటీవారికి దీనిపై జ్యూరిస్ డిక్షన్ ఉంటే శ్రద్ధతీసుకొంటారా?

—పౌరుడు.

కోవూరు సెక్షను ఆఫీసరుపై అర్జి

జిల్లా ఇంజనీయరువారి విచారణ.

కోవూరు సెక్షన్ ఆఫీసరు పి. డబ్ల్యు డి. హెబ్బారుగారుమీద కోవూరు తాలూకాలోని కొన్ని గ్రామముల రైతులు వ్రాసియున్నపిటిషన్ 11-10-37 తేది శ్రీ యగ్జిక్యూటివ్ యింజనీరుగారు విచారణజరుపుటకు ఆఫీసుకు సాయంత్రం షుమారు 4 గంటలకువచ్చిరి. రాగానే వారిరాకకై ఎదురుజూచుచుండిన రైతులను ఆవరణములోనుండి బయటికి వెడల నడిపించిరి. శ్రీయుత కాసరం రామారావు బి.ఏ.బి.ఎల్. గారు రైతుల తరపున మాట్లాడుటకు వకాలతు దాఖల్ చేయబోవగా ప్రస్తుతము వీలుకాదని వారినిపంపివేసిరి. తరువాత కొంతకాలము పంగం సబ్ డివిజనల్ ఆఫీసరుగారితోను హెబ్బారుగారితోను మాట్లాడిన తరువాత బామరమడుగు రైతులను పిలువగా వారు సిద్ధముగానుండినను వారిని విచారింపక పాటూరు గ్రామరైతులు (1) చిట్టమూరు వెంకు రెడ్డిగారిని (2) బోగోలు శంకరరెడ్డిగారిని (3) కోటంరెడ్డి వెంకురెడ్డిగారిని విచారించిరి. చిట్టమూరు వెంకురెడ్డిగారున్నూ బోగోలు శంకరరెడ్డిగారున్నూ తాము నిర్ణయించుకొన్న వకీలుద్వారా స్టేటుమెంట్లు తీసుకొనిన యింజనీరుగారు రికార్డు చేసుకొనిన స్టేటుమెంట్లలో చేవ్రాలు చేయుటకు ఒప్పుకొనిరిగాని అట్లు జరుగనందున యింజనీరుగారు రికార్డుచేయు స్టేటుమెంటులో వారు చేవ్రాలు చేయలేదు. మూడవవారును వకీలు లేకలేదనిరిగాని స్టేటుమెంటులో చేవ్రాలుచేసిరి. యీముగ్గురిని ఒకరొకరినిగా లోపలకు పిలిచినను ముగ్గురి స్టేటుమెంట్లు పూర్తిఅగువరకు వారిని బయటికి రానివ్వలేదు. యీ ముగ్గురివల్లను స్టేటుమెంట్లు పుచ్చుకొనుటకు సాయంత్రం షుమారు ఆరుగంటలయినది.

—ఒకవిలేఖరి

ఫండాఫీసు ఉద్యోగులసంఘ దశారా ఉత్సవం.

సంఘ స్థాపన పాలకులకు యిష్టం లేకున్నా, దశారా పూజా పురస్కారానికి అనాది ఆచారభిన్నంగా ఫండు భవనం యివ్వకున్నా అరుణాచలంగారి మధురగానంతో, సినిమా ఆక్టరు రాళ్లపల్లి వెంకటేశంగారి పిడీలు వాద్యంతో, రాయిప్రోలు సుబ్రహ్మణ్యశాస్త్ర్యాది రసికవరుల శిరఃకంపంతో, పెద్దల ఆశీర్వాదంతో దశారా జాతీయోత్సవం 14 తేది ఇదివరకుంటే అధికంగా, ఆకర్షణీయంగా, విజయవంతంగా, నిర్విఘ్నంగా జరిగినదని సూతుండు శౌనకాది మహామునులకుం జెప్పినట్లు దురుగంటి రాఘవరెడ్డిగారు కోటూరి ఆదిశేషయ్యగారికిం జెప్పె.

—ప్రేక్షకుడు.

ఆంధ్రరాష్ట్ర రైతుకమిటీ సమావేశం

కార్యనిర్వాహకవర్గ సమావేశము 18 తేది పగలు 3 గం॥కు బెజవాడలో రైతుసంఘ ఆఫీసులో జరుగును. సభ్యులు రావలెను.

విషయము (1) మారుటోరియం బిల్లు (2) ప్రభుత్వానికి రాయబారం (3) సెటిల్మెంటు అధికపన్నుల రద్దుచేయుకోరుట. (4) జమీన్ రైతు విచారణసంఘ ప్రశ్నలు (5) రైతుయాత్రా కార్యక్రమం (6) బట్లీవాలా అరెస్టు (7) ఇతర విషయాలు.

చలసాని వాసుదేవరావు,
కార్యదర్శి.

వెంకటగిరి పట్టాభిషేకం

ఉద్యోగుల దిరుసులు.

అవసరమైన ఉత్తర్వులు.

నెల్లూరుతాలూకా విశేషాలు

ఏలినవారి పట్టాభిషేకానికి సర్వకర్తలు యావత్తు మంది యీక్రింది దుస్తులతో హాజరు కావలెనని ఉత్తర్వులిచ్చారట సర్క్యులరు జారీకాబడింది.

డ్రస్సుల నిర్ణయం.

తెల్లని లాంగుకోటు.

తెల్లనిపట్టు.

తెల్లని కట్టుపంచ.

తెల్లని పైబైఠంగుడ్డ.

కాలికి బూట్సులు (పీటికిమాత్రం రంగు నిర్ణయించలేదు.)

ఈ డ్రస్సులు లేకపోతే పట్టాభిషేక స్థలానికి అలవ్ చేయబడరని వ్రాశారు.

ఉద్యోగస్థులంతా గ్రామాలమీదబడి వారి వారి తాహతులకొద్దీ దోచుకొన్నారు. ఒంగోలు బజార్లోబడి డ్రస్సులన్నీ కుట్టించుకొని మిగిలిన డబ్బుతో రెండువాల్లు యిక్కడకే పట్టాభిషేక భోగం అనుభవించారు.

ఇంతలో పట్టాభిషేకానికి నాకర్లెవ్వరు రావద్దని తియగా ఉత్తర్వువచ్చింది. దీనితో జాలి పోయినారు పాపం! చేసుకొన్నహోదు, పెట్టిన ఖర్చు, కుట్టించుకొన్న డ్రస్సు వృధాఅయిపోయినవి. ఎంతఆశాభంగం! ఎంతఆశాభంగం!! తహసీల్ దారు పల్లెల్లోని ముక్తిబంజరు రిమూవను విషయము, మొదలగు తకరార్లన్నీ పట్టాభిషేకోత్సవ సందర్భంలో మనిమికేస్తారని రైతులకంతా వాగ్దానం చేసియుండెను. రావద్దన్న సర్క్యులరు నిర్ఘాంతపరిచింది.

ఇంతలో మూడోసర్క్యులరు తహసీలుదారులు మాత్రం రావచ్చునని వచ్చింది. దీనితో వడి మింటివారికి సగంబెంగ తీరింది. రైతులకోర్కెలన్నీ పెరవేర్తారని నెల్లూరు తహసీలుదారుని మేళతాళాల్తో పట్టాభిషేకానికి సాగనంపినారు రైతులంతా. తక్కినడ్రస్సులు కుట్టించుకొన్న వారంతా చీదసుకుంటూ ఉన్నారు పాపం!

9—10—37 }
మకాం, ఒంగోలు } —సంచారి.

రు 500 ల–వెండికప్పునజరానా.

పట్టాభిషేక సమయంలో నాకర్లు రు 500 లకు తక్కువగాని, వెండికప్పును సమర్పించుకోవాలని యీకొత్తొక ఉత్తర్వువచ్చిందట. దాన్నిచూచి నాకర్లుకేలకాయలుబట్టుకొని చీకట్లో ఈలా విచారపోతున్నారు.

“డ్రస్సులకని ఒకమాటు గ్రామాలమీదబడి దోచుకొంటిమి. ఈతూరి తియగా పల్లెలమీద వెళ్లితే రైతులు తంతారు. గుమాస్తాలే పెట్టుకుంటామంటే 8 నెలల జీతాలు రావలసియుంటె అవి కన్న. అడ్వాన్సుల ఆచారమున్నా యీ ఖర్చుల హడావిడిలో యివ్వరాదదని తహసీలుదారు హుకుం. ఏంచెయ్యమంటారు సార్ అంటే, పలుకరు మాట్లాడరు. కంచలమామా శ్లంతా మీకతీకుకొంటికే యీ మొత్తం మీ కే

ధరించండి, లేవు మహారాజా శీలాప్రతిష్ఠకయ్యేలు మేం ధరించుకోలేమంటే తహసీలుదారుకు పట్టరాని కోపంవచ్చింది.

పోనీ పెళ్లాలమెళ్లల్లోని పుస్తెపూసో కుదువ పెడతామంటే ఇయ్యకున్నారు, పండగఖర్చులు, ఏ మకాన్నా విచ్చిన్నవయ్యాయని తహసీల్ గారు ప్రధాని మరాబులచేత బాగా మెప్పే మాయని యిట్లో దొంగలబడ్డారు, నగలుకోసం కాపురాలు చేయాలేము, వాగ్ద్యయాజమానుదారి అంటారు. ఇక ఏమిచెయ్యాలనో! చెలి ఇదు ఈపనిక్రియతోకపోతే నాకర్లు ఊడిపోతకే మెరా బాబూ”

అంటూతలకాయలు బట్టుకొని ఊళ్ళేని యున్నారు. విన్నదహానాలు యదార్థంగా తెలియ వ్రాసిపంపుకొన్నాను.

10—10—37 }
మకాం, ఒంగోలు. } —సంచారి.

—— ——

పట్టాభిషేక బహుమతులు

అరెస్టువారంట్లు.

నెల్లూరు సివిల్ కోర్టులో 40 వారంట్లు దరఖాస్తులు దాఖలుచేశారనీ, ఇందులో 18 అరెస్టు వారంట్లని తెలుస్తున్నది. పట్టాభిషేకం వారు ఈ అరెస్టువారంట్లు వెంకటగిరి చేరినవట. ఇవి పట్టాభిషేకానికివచ్చిన రైతులకు బహూకరించనున్నారో! ------ —ఒక రైతు.

బాట్లివాలా
రాజద్రోహపు కేసు.

నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో జామీను నిరాకరింపబడినమీదట జిల్లా సెషన్సు కోర్టులో జామీన్ పెటిషన్ దాఖలుచేయబడెను. 16 తేది

దరిశి డివిజన్

జమీన్ రైతుల మహాసభ

——(౦)——

20—10—37 తేది బుధవారం దరిశిడివిజన్ తాళ్లూరు గ్రామములో

అధ్యక్షులు:

శ్రీ ఎన్.జి. రంగా నారాయణరావుగారు, యం. యల్. ఎ.

సభాప్రారంభకులు;

ఆచార్య రంగనాయకులుగారు.

రైతులును, రైతాభిమానులును విచ్చేయ ప్రార్థితులు.

దట్లు విశ్వేశ్వరులు,	చందోలు పేరయ్య,
రాచకొండ కోటయ్య,	ఇడమకంటి గుర్వారెడ్డి,
ఆహ్వాన సంఘాధ్యక్షులు.	అంగలకుదిటి మల్లిఖార్జునరావు,
	కార్యదర్శులు.

పట్టాభిషేకం
ఈ అప్పు ఎవరికి?

పొదిలి తహసీలుదారుగారు అక్కడ శ్రేష్ఠిగారినొకరిని పట్టాభిషేకానికి రమ్మని ఆహ్వానం చేసి రు 400 లు అప్పు యివ్వమనిన్నీ వడ్డీతోగూడా యిస్తామని అడిగారట. ఆ శెట్టి పట్టాభిషేకానికి పోనూలేదు, ఆడబ్బు యివ్వనూలేదు. ఎందుకీ దబ్బు? ఎవరికీదబ్బు? అని పల్లెల్లో చాలా ఆందోళన కలిగింది. క్రింది వుద్యోగులు సంస్థానప్రతిష్ఠ నీలా కాపాడుతుంటారు.

—పొదిలి విలేకరి.

చందా–లెక్కను, పొట్టేళ్లు

“పట్టాభిషేకంబు ప్రజలచందేగాని ఆర్తులకేనియు అన్నమిడెనే?”

—కవి.

గ్రామానికి రు 10 ల వంతు వెంకటగిరి తాలూకాలో తహసీలుదారు పట్టాభిషేకోత్సవ ఖర్చులకని–పెద్దగ్రామానికి రెండు పొట్టేళ్లు, చిన్నగ్రామానికి ఒక పొట్టేలువంతు బాధించి వసూలు చేశారు. పట్టాభిషేకానికి పరాయివారికి ఆనందం, పల్లెల్లోవారికి దుఃఖం. ఈచందాడబ్బు ఎవరిచేరం కో?

—ఒక రైతు.

—— ——

వాయిదా వేయబడివున్నది. ప్రాసిక్యూషన్ తరపున వి.యల్. ఎతిరాజ్ గారును, (మద్రాసు) బాట్లివాలాగారి తరపున టి. ఏ. శివరామయ్య (నెల్లూరు) వాదించెదరని తెలియుచున్నది.

అసలుకేసు నవంబరు 4 తేదికి వాయిదావేయబడియున్నది.

ముద్దాయి తరపున సాక్షులు.

1 జయప్రకాశ్ నారాయణగారు అఖిలభారత సోషలిస్టుపార్టీ కార్యదర్శి.

2. గౌ॥ బులుసు సాంబమూర్తిగారు (మద్రాసు అసెంబ్లీ అధ్యక్షుడు.)

3 అన్నప్రగడ కామేశ్వరరావుగారు

4 మద్దూరి అన్నపూర్ణయ్యగారు.

5. డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షుడు.)

6. దువ్వూరు బలరామిరెడ్డిగారు. నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి)

మరి 5 గురు వెంకటగిరి వారలు.

——

పశ్చిమగోదావరిజిల్లా
రైతుసంఘం

——

వర్కింగ్ కమిటీ కార్యనిర్వాహకసభ 20 తేది తాడేపల్లిగూడెంలో జరుగును.

కలిదిండి సుబ్రహ్మణ్యం,
కార్యదర్శి.

—— ——

హైకోర్టులో
కోర్టుధిక్కార నేరము.

రామానాయుడు,
వణ్ణ్మగంగార్లమీద.

వెంకటగిరి హరిజన కాంగ్రెసు శాసనసభ్యుడు కమతం వణ్ణ్మగంగారు వెంకటగిరి ఆరకమాలలకు ధనసహాయముజేయుమని 27-8-37 తేది జమీన్ రైతుపత్రికలోను, అదేతేది ఆంధ్రదినపత్రికలోను, 1-9-37 తేది ఆంధ్రవారపత్రికలోను ఒకవిజ్ఞప్తిని ప్రకటించినారు.—

సదరు విజ్ఞప్తిలోని కొన్నివిషయములు వెంకటగిరిరాజా గారికి, ఆరకమాలలకుమధ్యజరుగుచుండే సివిలుకేసుకు సంబంధించియున్నవనియు, సివిలుకేసు పెండింగులోఉండేటప్పుడు యిట్టివి ప్రకటించడంవల్ల న్యాయనిర్ణయమునకు భంగం వాటిల్లుననియు, కావున యిది కోర్టు ధిక్కారనేరమనియు, (Contempt f Court) తెలుపుచూ మద్రాసు హైకోర్టులో జమీన్ రైతుపత్రిక ముద్రణ, ప్రచురణాధిపతి నెల్లూరు వెంకటాద్రి నాయుడు, కమతం వణ్ణ్మగంగారలమీద హైకోర్టులో పిటీషన్ పెట్టిరి. దానిమైపిరువురు 11 తేదీ హైకోర్టుకు హాజరైరి. 12వ తేదీ వాయిదావేయబడెను. ప్రధానన్యాయమూర్తి, మాధవనాయరుగార్లఎదుట 12 తేది విచారణకు రాబడెను. ఇరువురు కౌంటరు అఫిడివిటుల దాఖలుచేసిరి. తాముకోర్టును ధిక్కరించు ఉద్దేశ్యములేదనియూ, బాధపడువారిజనులకు ధనసహాయముచేయుమని విజ్ఞప్తి ప్రకటించినామనియు, అథవా కోర్టువారుఅది కోర్టుతిరస్కారమేనని భావించునెడల తాము పశ్చాత్తాపమును వెల్లడించుచున్నామనియు, అఫిడవిటులలో వ్రాసిరి.

రాజాగారిపక్షమున పతంజలిశాస్త్రిగారును, రెస్పాండెంట్లు పక్షమున బి. సోమయ్యగారును హాజరైరి.

కోర్టువారు ఆవ్యాసములోని భాగములు కోర్టుధిక్కారముగ తీర్మానించిరి. అవిప్రకటించినందుకు రెస్పాండెంట్లు యిరువురును బహిరంగకోర్టులో పశ్చాత్తాపము(Regret)ను వెల్లడించినందున కేసును పరిసమాప్తముచేయుచూ రు 100 మాత్రముపిటీషన్ దారుకు ఖర్చులక్రింద కట్టియివ్వ నిర్ణయించిరి.

——

చేనిగుంటకేసు
త్రోసివేశారు.

మైగ్రామమ్ములు జిల్లాబోర్డు ఎన్నికల్లో కాంగ్రెసుపక్షమున నిలిచిన రాజ మొదలియారుగారికి ఓట్లుయివ్వమని నిర్బంధంచేయగా అందుకు విన కుండాపోయినవారి పంటను చోరీగా కోసుకొనిపోయినట్లు కాంగ్రెసుపార్టీవారైన 7 గురు ముద్దయిలమైన తెచ్చిన నాలాను నమ్మకములేదని సూళూరుపేట సబ్ మాజిస్ట్రేటుగారు 15—10—37 తేది త్రోసివేసినారు. కాంగ్రెస్ పక్షంవారైన ముద్దైల తరపున వెన్నెలకంటి రాఘవయ్యగారును, జమీందారుపక్షం వారైన ఫిర్యాదులతరపున బి. అన్నాసామయ్యగారును కేసు నడిపిరి.

—సూళూరుపేట విలేఖరి.

—— ——

నెల్లూరుజిల్లా అవసర రైతుమహాసభ.

10 తేది నెల్లూరులో గద్దెరంగయ్యనాయుడుగా నధ్యక్షతన జరిగింది. వారిష్టాని కె. కోటిరెడ్డిగారు యం. యల్. ఎ. సభప్రారంభకులు. మూసు టోరియం బిల్లునుగురించి రెడ్డిగారు కీన్దోపన్యాసమిచ్చిరి.

—— ——

నెల్లూరు ముచ్చట్లు.

విమర్శకుడు.

ఎ. సి. సుబ్బారెడ్డి

ఎ. సి. సుబ్బారెడ్డిగారు కాంగ్రెసుపక్షాన మునిసిపాలిటీకి నిలబ్డానని కాంగ్రెసు అధ్యక్షునికి సన్నిధానంలో దాఖలుచేసి అప్లికేషన్ పత్రంతో ఉండగానే మిత్రుడు రాజేంద్రరావు ఖాళీచేసిన కౌన్సిలరు కమిటీ జాగాకుంటు సెక్రటరీనిప్పు అంగీకరించడం—

మునిసిపల్ బండాలోగూడా యూనియన్ బాక్సుగూడా ప్రతిష్ఠించిపోమ్మని లోగడ గోపాలరెడ్డిగారికి ప్రాయడం-ఇదిరేపూ రెడ్డిగారి నిష్క్రమ కాంగ్రెసభిమానానికి నిదర్శనమంటారు; కానీ దానికి ఎందరున్నా గుండెలున్నాయా కాపులీధి ప్రాంతారణ్యంలో.!

పబ్లిక్ ప్రాసిక్యూటరు.

కాట్లివాలా కేసు నడపడానికి పబ్లిక్ ప్రాసిక్యూటరు మాలెకొండారెడ్డిగారుండగా ప్రభుత్వం వారు మద్రాసునుండి రూథిరాల్ గారిని తేవడం, వారికిసహాయసంపత్తులకు గూడా రావుసాహెబ్ కవ్వేటి విశ్వనాథరావుగారిని నియమించడం మాస్తే ఈకథ బ్రాహ్మప్రపంచానికి అర్థంగాని ఆరోపమయంగా ఉంది. ఔను! గీతారామునిలో గొడవ ఆడిమళ్ళనుకేలా అర్థమౌతుంది!

పెళ్లిచేబోర్డు కెవర్ని?

నామినేషన్లు 5 తేదీతో ఆఖరైపోయాయి నవి. ఉత్తరబోర్డుకు కోఆప్షన్ అవసరంలేదట. దక్షిణబోర్డుకు ఒక్క క్రైస్తవునిమాత్రం కోఆప్ట్ చేసుకోవచ్చు. కాని ఎవరా క్రైస్తవవ్యక్తి! పున్నయ్యగారువుంచివారే గాని నిన్న నామినేషన్లలో గంటుకొట్టి తిరుగానేడు కోఆప్షన్లలో రానడమూలవకేప్రశ్న! అథవా నాలుగు దివాలపాటు మద్దెగుంగారి నేమయినా క్రైస్తవుల్లో కలపరా!

దేవాలయ అడ్వయిజరీబోర్డు

కొండప్పగార్ని దక్షిణదిక్కారు మార్చారు. పోతూపోతూ ఉమహేశ్వరు కాంగ్రెసుపాలలో జస్టిసులకణాన్ని కలిపి పోయినాడు. జిల్లాదేవాలయ బోర్డుకు బద్దెపూడి, ఓరుగంటి, రేబూరు, వెరుమాళ్లయ్య, నలుగురు కాంగ్రెసు శాసనసభ్యుల్ని ముగ్గురు జస్టిసుమువాలో ముడిపెట్టిపోయినాడు. (అబ్బాయినాయుడు, శివారెడ్డి, కాటంరెడ్డిరామిరెడ్డిగార్లు)

కొండప్పా! శేష!! మానాయుడుగారితోటి నీవుగూడా ధీరోదాత్తనాయకుడవేనయ్యా!

ఉత్తరబోర్డు వైస్ ప్రెసిడెంటుగారూ!

చెంచయ్య నాయుడుగారూ! మీకిచ్చిన ఆ చిత్తుకాకితాల చేప్రాలు అధికారాన్ని పార్టీ అంగీకరించిందా? ఈసంబంధంలో అమాటే మరచిపోయ్యావు గాబోలు? ఔరా! అధికారవ్యామోహ విస్మృతి!

కొండూరు యంటిబాడుగ.

"ధీరులకు నీయూ మేలని పాలింపగు వారికేళి-సలిలముద్రికే" అన్నాడ- వేమన.

ఔఁ! పెద్దవారిఆశ్రయం వృథాపోతుందా! కొండూరు నరసింహాచారిగారు ఛేర్మెన్ గారిని ప్రశ్రయించపోయేసన్నందుకు రు 15ల యంటిబాడుగ ను రు 20 లకు హెచ్చించారు. కాని యిది అక్కడి తీయకూడదు. ఎందువల్లనంటే! మునిసిపాలిటీలో ప్రవేశించగోర్చాడేవారెవరైనా ఉన్నారా

అంటే యీకాంట్రాక్టర్ని చెప్పి పరోక్షన్ని చెప్పారు. ఈలాంటివారల్లో 10 మంది కౌన్సిలర్లు ప్రజాసంఘాలకు నిర్దుష్టంగా పాలించవచ్చు. ఇన్ని సంవత్సరాలనుండి ఈ గ్రామ్యములేకుకొన్నది యీ స్వకార్యమెట్టెట్టో! ఇదిగూడా రాజగోపాలాచారిగారి వృద్ధాప్యమున్నిపాలటీని నడుపుకోని పోతున్నారుకాబట్టి పాపం! లక్షించాము. విశేషము యీ కాంట్రాక్టర్ని అక్షేపించిన పేరుసేవకు సక్కరిచినవారికి కూడు ప్రభుత్వాధర ఎంతమాత్రం! సాహాయ్యగారుంచేరాదు పెద్దలో బల్లమాదిరి మూడుదివింటిగావాడే గా! అవాడు చేసుకోవాలంటే ఎన్ని స్వకార్యాలు కావు! ఇతని సేవమాత్రం మున్సిపాలిటీ గోల్పోవడం దురదృష్టం—

ఇంతా విమర్శించడానికి కలమెత్తి, అభినందించడంతో పూర్తిచేసినా. ఇది నాకే ఆశ్చర్యంగా ఉంది—

స్వర్గీయ
తిక్కవరపు సుదర్శనమ్మ
గారి స్మృత్యర్థం

ప్రసూతి మందిరదత్తోత్సవం.

నెల్లూరు అమెరికా ఆసుపత్రిలో తిక్కవరపు రామిరెడ్డిగారు తనధర్మపత్ని దివంగత సుదర్శనమ్మగారి స్మృత్యర్థం రెండువేలఖర్చుతో ఒక ప్రసూతిమందిరం నిర్మించిరి.

ప్రవేశోత్సవం 8 తేది సాయంత్రం తిర్పేనాన్ని కలెక్టరుగారి అధ్యక్షతన జరిగినది. పౌరులు పెక్కుమందివచ్చిరి. ప్రథమంలో కలెక్టరు ఖాన్ బహద్దూర్ హుమాయూన్ సాహెబ్ గారు పాత్రోచితవాక్యాన్ని కూర్చిన్నీ, వెంటిమెక్ గారి సేవను కూర్చిన్నీ ప్రశంసించిరి. సుదర్శనమ్మగారి ఫోటోను అమెరికను ల్యాంపులారుమూరి బహిరంగపరచి, రామిరెడ్డిగారు మాట్లాడుచు ఇందులో తన ప్రశస్తి ఏమీ లేదనిన్నీ స్వర్గీయ సుదర్శనమ్మగారి వాగ్దానాన్ని తాను నెరవేర్చితిననిన్నీ, దీనిని పేదల ఉపయోగంగా వినియోగించవలసినదని కోరుచూ మందిరాన్ని ఒప్పగించిరి. వృద్ధమూతి డాక్టరు వెంకటేశ్వర్లుగారు తనసేవాప్రశంసకు కృతజ్ఞత తెల్పుచూ, సుదర్శనమ్మగారి దయార్ద్రహృదయాన్ని ఉగ్గడించుచూ మందిరదత్తాన్ని స్వీకరించిరి. ఆ సుపత్రి పరివారమంతా ఉత్సవంలో పాల్గొన్నారు. —స్వ. విలేఖరి.

భారతకాంగ్రేసు కమిటీలో

నె. రాఘవయ్యగారి తీర్మానాలు.

కలకత్తాలో 29 తేది జరుగనున్న అఖిలభారత కాంగ్రెసు కమిటీలో వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రతిపాదింపనున్న తీర్మానసారాంశాలు:—

(1) జమీనుదస్తు బహిష్కరణం.

(2) సి. టి. ఆక్టుకు భారతశాసనసభలో కాంగ్రెసు పార్టీవారు ప్రయత్నించవలెను.

(3) మద్రాసు ప్రధానమంత్రి సి. ఆ. డీలు నాదరించుటలోను, రైతుయాత్రికుల పోలీసువారు అన్నంటుకుటలోను, కొత్తపట్నం ఖైదీల విడుదలచేయుచు వర్గవైశమ్యమునుగూర్చి చేయు ప్రచారములను ప్రభుత్వము అణగద్రొక్కనని చేసిన ప్రకటన సందర్భమునను, న్యాయశాఖను, కార్యనిర్వాహక శాఖను విడదీయ సమ్మతింపక పోవుటలోను-తమ అసమ్మతిని జూపుచున్నారు.

పెదపవని ఎస్టేటులో

శిస్తురేట్లు తగ్గించినారు.

పెదపవని జమీందారుగారు కొమ్మి గ్రామ మాగాణి గొర్రు 1 కి రు 50 ల రేటున్నదానిని రు 30 లకు తగ్గించినారట. కొంతవరకైనా దృక్పథంమార్చుకొన్నందుకు సంతోషం! కాని ఇది చాలదయ్యా! ప్రక్కన గవర్నమెంటు గ్రామాల రేట్లప్రకారం ఎస్టేటంతా తగ్గిస్తే ఆనాడు ఆనంద పడడమేగాదు అభినందిస్తాముగూడా. దీనికి కారకుడైన దివాన్ వై. సూర్యనారాయణచౌదరిగారికి వందనాలు.

—ఒక రైతు.

తాటిచెట్లను గీతకివ్వరాదు.

మద్రాసు ప్రభుత్వమువారి మద్యపాన నిషేధ కార్యక్రమము ననుసరించి హిందూమత ధర్మాదాయముల బోర్డును చెందునట్టి మఠసంస్థలు, దేవాలయముల యొక్క యూ ట్రస్టీలు యికమీదట తమ సంస్థలకు, చెందునట్టి టెంకాయచెట్లను, తాటిచెట్లను కల్లుగీతకుగాను, గుత్తకు నొసగగూడదని బోర్డువారు ఉత్తర్వు జారీచేసిరి.

కోడూరుపాడు వ్యవసాయ కూలీలసమ్మె.

కోడూరుపాడు గ్రామమందు యిటీవల వ్యవసాయకూలీల సమ్మె జరిగియుండెను. దాని రాజీ సందర్భమున జిల్లా లేబరు ఆఫీసరువారికి రైతులు శేబూరు రఘురామిరెడ్డి, శేబూరు కోటారెడ్డి, శేబూరు వీరారెడ్డి, కోడూరు రఘురామరెడ్డి, శేబూరు వెంకురామరెడ్డిగారలు ఈక్రింది స్టేటుమెంటును 28-9-37 తేది యిచ్చిరి. ఈ స్టేటుమెంటులోని కూలీల రివాజుకు అంగీకరించమని కూలీలు గున్నం పెద్దయ్య, జొన్నవాడ చిన్నయ్య గున్నం పోలయ్య, గున్నం వేమయ్య, పర్వేపల్లి సామ్యుయల్ గారలు కూడా వ్రాసియిచ్చిరి.

మా గ్రామములో కొంతకాలము పట్టి కూలివాండ్లు సమ్మెకట్టివుండిరి. దానిని నివారించుటకై మేము యీక్రింద వ్రాసిన కూలి యిచ్చుటకు ఒప్పుకొన్నాము.

పాతు కాలములో ఆడకూలిగాని, మొగకూలిగాని ఉదయం 8 ఘం॥లు మొదలు సాయంత్రము 6 ఘంటలవరకున్నూ పనిచేయుచుకున్న మధ్యాహ్నము భోజనం నిమిత్తము కొంత విశ్రాంతి వాండ్లకుకూడు యిచ్చుటకున్న ఏర్పాటు. అట్లా పనిచేసినప్పుడు మనిషి 1-కి రోజు 1-కి ఒకమంత తెల్లవడ్లున్నూ, అర్ధణా రొఖకూలియున్న యిచ్చుటకు ఏర్పాటుచేసినాము. మొగకూలికి రొఖం కూలి లేదు. మొగకూలి వుదయం 6 ఘంటలకు పనిలో ప్రవేశించ్చినయెడల వాడికి చద్దిఅన్నము పెట్టుటకు ఏర్పాటు. ఆడకూలీలు వుదయం 6 ఘంటలకు వచ్చే ఏర్పాటులేదు.

పాతుకాలముగాక యితర కాలమందు మనిషి 1-కి ఒకమంత యర్రవడ్లుయిచ్చుటకు లేక మూడు సవాసేర్ల తెల్లవడ్లు ఇచ్చుటకు ఏర్పాటుఅయినది. ఆకాలమందు రొఖకూలి యిచ్చే యేర్పాటులేదు.

యీగ్రామములో కొందరు సేద్యగాండ్లు వున్నారు వెల 1-కి సేద్యగాడికి తూమున్నర యర్రవడ్లున్న సంవత్సరం అభయన మనిషి 1-కి 7 తూములు మొదలు 10 తూములవరకు వడ్లు యిచ్చే ఏర్పాటుకలదు. వడ్లలో సగం తెల్లవడ్లు, సగం యర్రవడ్లు అయి వుండవలెను. కోతల కాలములో రోజు 1-కి మంతెడు యర్రవడ్లున్న మధ్యాహ్నం భోజనమున్న యిచ్చుటకు ఏర్పాటు. వుదయం 8 ఘంటలు మొదలు సాయంత్రం 6 ఘంటలవరకు అప్పుడు కూలీలు పనిచేయుదురు. ఊలవ తీతకాలములో కూలీలు వుదయం 7 ఘంటలకువచ్చి మధ్యాహ్నం 11-30 ఘంటలకు వెళ్లిపోయి తిరిగి 2-30 ఘంటలకు వచ్చి సాయంత్రం 6 ఘంటలవరకు పనిలో వుండవలెను.

మాకు కూలీలకొందరు సొమ్ము బాకీవున్నారు. దానిని ఎగగొట్టవలెనని వాండ్లు ప్రయత్నము చేయుచున్నారు. యీస్టేటుమెంటును కలెక్టరుగారి విచారణ నిమిత్తం యిచ్చినాము. చిన్నరోములకు కూలీలు అవసరమున్నపుడు ఎక్కువమంది కూలీలు ఏకముగావచ్చి వాండ్లందరిని ఒకరయితే పెట్టుకోవలెనని వాండ్లుచెప్పకూడదు.

—ఒక విలేఖరి.

చీనా జపాను యుద్ధం.

40 వేల మైళ్ల ఆక్రమణ.

చీనా జపాను యుద్ధవార్తలు యింకా పత్రికలకెక్కలేదు ప్రాణివా లేవో! అప్పుడే చీనా రాజ్యాన్ని 40 వేల చదరపుమైళ్ల విస్తీర్ణప్రదేశాన్ని జపాను మింగివేసిందట-చీనా వల్లమందు భాయిల్లారా! ఇంకా ఎక్కడ నిదరపోతున్నారా నాయనా!

కుబేరా ఫిలిమ్స్ (లిమిటెడ్) నెల్లూరు.

ప్రథమ పౌరాణికచిత్రము.

మార్కండేయ

ప్రతిభావంతులగు నటీనటులు

గొప్ప సెట్టింగులు, భయంకర కారణ్యములు, క్రూరమృగములు చూచినంతనే శరీరము స్తంభించిపోవును. సర్వ రాజ్యములు కనులమోసగించు ట్రిక్కులతో రానున్నది.

చల్లపల్లి ఎస్టేటు లంకల రైతుల దుస్థితి

గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు.
(కవితాలంకార రైతుసంఘాధ్యక్షుడు.)

పోతిగడ్డలంక గ్రామము 6 ఉపగ్రామములకు తల్లియై కృష్ణానదిలో ఉన్నది. 1. కొప్పుల్లంధపాలెం, 2. తడికిలపూడి, 3. జువ్వలపాలెం, 4. తిప్పల కట్ట, 5. తురకపాలెం, మొత్తం జనసంఖ్య 6000 మహారక్షలను. 25 సం॥ క్రిందటివరకు ధనధాన్య లక్ష్మీనివాసమై ఉప్పొంగినది. తదనంతర దుర్దృష్టవశమున కృష్ణానదీ ప్రవాహమువకు తలమర్ల తిల్లి గ్రామమగుటచే పలుపున్న కోతితములైన తోటలకు, పచ్చిక బీటి భూములను, వీటిరంగు పరిశ్రమ, పశుకరములగు చేలకొలది విసుగుల నీటి తొట్ల కట్టడములను, జేబేట విరచితమైటుచేతను కాదలవల్ల భూములన్నియూ యిసుక కేయబడుట చేతను, లంక రైతులు భూములు సారరహితములై పంట సౌకర్యములు గోరబడి క్రమేణా రైతు లభి లాభస్థులవచ్చెను. లోగడ వ్యవసాయమే ప్రధాన వృత్తియై కోట్లుట్టయూ, యితర సహాయకవృత్తులు కూడ తగురీతిని సహాయపడెడివి. లోగడ 60 ఎకరములుగలవారు కూడ గాయవర్తకము కట్టి పెట్టివేసి ఊరూర తిరుగు గతి పట్టినది. కంపాలి, వడ్రంగి, మంగలి వగైరాలు కొందరు ఆస్యాగ్రామములకు వెళ్లిపోయిరి. ఐశ్వర్యవంతులైన కొందరు రైతులు చేసు క్షీణదశకు వచ్చినను కేయుటకు వేసుకొలది శక్తిపోగా మిగిలిన భూమిని పట్టుకొని క్రేలాడుచున్నారు.

ఎస్టేటువారి ఆనుగ్రహం సంపాదించిన ఏదియో కరద్దగోరప్ప మిగిలినవారందరు సామమాత్రావశిష్టులై గ్రామమును వదలలేక జమీదారీ కస్తు కములుభాధలనుభవించుచు, కృషించుచున్నారు. వీరిస్థితి గాంచినచో ఎస్టేటు క్షేమమునకే వీరు బ్రతికి వున్నారాయనిపించును. పూర్వపు భూస్వరూపమున పంటలును నశించినది. కాని కస్తు భారము మాత్రం పెరుగుచున్నది.

జమీ లంకలు.

ప్రస్తుతం రైతుభూమికంటే జమీ లంకభూమే యొక్కువగలదేమోనని సందేహముగానున్నది. ఈ లంకరైవనం స్వల్పకస్తునకు దీర్ఘకాలం రైతువెచ్చు చోనమ్మి రైతు సేద్యము శ్రేయోటకు అవకాశమందును. రైతువుపరం వనుసరించి, వర్తక సిద్ధాంతములపై స్వల్పకాలమునకు యొక్కువ పెంర్తమునకు మధ్య దశాయలను సృష్టించి కోట్లుపెంచి విత్తులు మొదటి గోతవరకు అంతరాయములు కల్గించుచు స్థానికముగ జమీ అధికారుల చిత్తమునకు వశులై అమానమముగ రైతు పీడింపబడుచున్నాడు. రైతు శేరీభూమికి ఎకరం 1 కి 4 రూపాయలకస్తు చెల్లించలేక పోవుటచ్చే బకాయిపడియున్న స్వల్ప ఆస్తి జేవమునకు తయారవుచుండగా యొకరం 1 కి రు 16-0-0 మొదలు రు 80 వరకు మక్తాకు సెత్తిని చేయుచున్నారు. యీ మక్తాలు తీర్చలేక వీరు పడుబాధలు చెప్పవలసినదికాదు.

సర్వే లేనిలేదు.

సర్వేలేకను డిమార్కేషన్ లేక కీల్దుబుక్కు ప్లాను పైగాల లేకపోవుటచే యీ లంకలు భూస్వపు కాలియందు పురాణి అడవి మనుష్యులుండి మిగిలిపోయిన వున్నారా అనిపించుచున్నది. ఎవరి పొలమంటూ యొంత విస్తీర్ణమో వారికి తెలియదు. గ్రామలెక్కలు, కలతోలంలేక వారియిండ్లలోనుండి కరణములు చెప్పేదిశే కడ పాక్కుగనుండి

కరణములకు కాసులైరువుచ్చినను. పురాతన శిస్తుల ననుసరించియే ఎస్టేటువారు కస్తు కములు చేయుచున్నారు. ప్రస్తుతపు శిస్తులను పరిశీలించినచో గ్రామమునందలి పద్ధరు లను పరిమాణు కారకులున్నారని జమీందారుగారికి తోచకపోవుట రైతుల దురదృష్టము. రైతుకూలి స్థితి ఎస్టేటువారి అభివృద్ధి తెలియగలదు.

1850 సంగాగా లంకలు ఆయకట్టు వి స్తీర్ణం యెకరాలు 6282 లు. అప్పటికి జమీందారుగారి స్వంత కుతంయెకరాలు 614 లు. 1875 సంగాగా ఆమానిద్ధతి అవగాహనుకు పాలి పద్ధతి తీసివేసి కస్తుపద్ధతి వచ్చిన రము వాటికి ఆయకట్టు యా 5820-76 సెంట్లు.

ప్రస్తుతం కారణములచేత కరణములు వ్రాసినట్టి పరిస్థుత వైనర్థిక స్వరూపములాగా మొత్తమారినను వాటిని లెక్కలలోనికి నూచించుటలేదు. 1888 ఫసలీలాగా అవగా 14 సం॥ క్రితము లెక్కల స్థిరపరచి యుంచేటు యేటివియపు సమానము చ్చయుంటలేదు. కొలతలం శేవు విరిగిపోయిన భూములకు కూడ రైతుకు కస్తు కట్టుచున్నారు. వైలెక్కల ప్రకారం రైతాధీనం చెప్పేడి భూమిలో సగం అయినను ఏటిపాలైనది. గానా లంకల పరిస్థితులేమనగా!

(1) తగిన శ సేద్యపు భూమిలేదు.

(2) పంటలుశేవు.

(3) కస్తుభారం అధికమై బ్రతుకు భారమైనది

(4) చాలమంది ప్రజలకు కూడు గుడ్డలేదు.

(5) సర్వేలేని కారణమున పాతుదాయక భూములు బొంతంత డొంకలు, బళారులు, ఆక్రమణలు జరిగి పాకేర్యం వహించినది.

(7) బకాయికస్తు పెరుగుచున్నది

(8) కస్తు కములు బాధ యొక్కువైనది.

(9) పోతార్లంక గండి పడిపచ్చినపుడు గ్రామములు భూములు మునిగి ధరింపరాని నష్టదాయకమవుచున్నది. వైకష్టములన్నియు తొలగవలెనన్న జమీందారుగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలెను. అర్జీలు పెట్టికే బుట్టదాఖలు, దర్శనానికి వెళ్లికే దర్శనం అందదు. యిన్ని కష్టములలోనున్న రైతులకు రక్షణోపాయము కల్పింప జమీందారుగారికి ప్రజలు రైతు సంగములు తగినశక్తి చేయుటలేదు. ముందు ఎస్టేటురైతులు రైతుసంఘముల మనవులు తిరస్కరించి నిర్లక్ష్యపరచి శాసనసభ్యులైన జమీందారుగారు ప్రజాప్రతినిధి వనిపించుకొనుట హాస్యాస్పదం.

నెల్లూరుజిల్లా గ్రామోద్యోగులకు

యీ నెల తే 24 దివ కావలి చిత్రరంజనహాలులో కావలి తాలూకా గ్రామ వుద్యోగస్తుల మహాజనసభ జరుప నుద్దేశించి సదరు తాలూకా కార్యదర్శి గారు అయిన చినుట నుబ్రహ్మణ్యముగారు ప్రమరించి యున్నారు. జిల్లానంతల కొక పద్ధతిని అవలంబించి జిల్లాసంఘము నుస్థాపించుండా ఆయా తాలూకాలవారు వారి వారి యిష్టానుసారముగా సభలు జరిగించుటవల్ల లాభమేమియు లేదుగావ సదరు తే 24-8-37 దిన జిల్లాసంఘమును స్థాపించే విషయమైన సదరుకావలిలోనే ఆలోచనసభ జరుప నుద్దేశించినాము గావ అన్నితాలూకాల సంఘముల అధ్యక్షులున్ను కార్యదర్శులున్ను సంఘములులేని తాలూకాల లోని పెద్దలగారును వుద్యోగ ప్రముఖులున్ను తప్పక విచ్చేయుదురని ప్రార్థించుచున్నాము.

యస్. రాజారావు,
కందుకూరుతాలూకా కార్యదర్శి

చేతిపనుల వరకరహస్యబోధిని



50 రూపాయలనుండి 500 రూపాయలవరకు నెలకు సంపాదింపవచ్చును.

ఈ పుస్తకములో అనేక విషయములైన పల్లా గిసులు, కొట్లు, అత్తరు, వెంట్రుకలు పెంచుటకు పైపూత, హేతాయిలకు పప్పర్ మెంటు, చాక్లెట్, కర్పూరం, లక్క-బోర్డుల పన్నిరు, మర్కట్, ఎకిలిక్ యాసిడ్, పైనాపుల్రసం, కర్పూరం, అద్దకము, రంగుతో పట్టు వలె మీ చేతులు, జీడి పప్పు, బాదం, పిస్తా, ఖర్జూరం, ఆక్రోటు, ఆపిల్ పండ్లు, ఎండు ద్రాక్ష, ఆరెంజ్ పండ్లు, ఆప్రికాట్ పండ్లు, పీచ్ పండ్లు, ఎండు ఖర్జూరం, ఎండు అంజూరం, ఎండు ఆపిల్ పండ్లు, ఎండు ఆప్రికాట్ పండ్లు, ఎండు పీచ్ పండ్లు, ఎండు ఆరెంజ్ పండ్లు, ఎండు ద్రాక్ష

అటవీ యిబ్బందులు

—[*]—

యస్. కె. సుబ్బయ్యగారు.
([illegible])

అడవులున్నయెడల రిజర్వుచేసినందున రైతులకు చాల యిబ్బందులు కలుగుచున్నవి. కొన్ని విషయములందు మాత్రము సర్కారువారు రైతులకు కొన్ని అనుకూలములను కలిగించుటకు ప్రయత్నించినారు. కాని అట్టి అనుకూలములు రైతులకు చాలవట్టునకు ప్రతికూలములుగానే యున్నవి. ఈ కష్టములనుగురించి మద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీలో యీ నడుమ ప్రస్తావన జరిగినపుడు వ్యవసాయ, గ్రామాభివృద్ధి శాఖామాత్యులగు గౌరవనీయులగు వి. మునుస్వామిపిళ్లైగారు రైతులకష్టములను నివారించుటకు మార్గములను ప్రభుత్వమువారు తీవ్రముగా ఆలోచించుచున్నారని తెలియజేసిరి. ఈ విషయము రైతులకందరికి ఎంతో సంతోషము కల్గించుచున్నది. ఈ క్రింద వదహరించిన మార్గములుకూడ రైతులకుగల కష్టములు చాలవట్టునకు తొలగించునని నమ్ముచున్నాము.

1. రిజర్వుప్రదేశముల సమీపమునందుండు గ్రామస్థుల సౌకర్యార్థమై గ్రామసమీపమున నుండు అడవిసరిహద్దులను 3 మైళ్లకు తక్కువ లేకుండా దూరముగా జేయించవలయును. అట్లు చేయుటచే పశువులు తిరుగులాడుటకును, రైతులకు కావలసిన కట్టెకంపలు తెచ్చుటకును అనుకూలము అగును.

2. రైతువ్యవసాయ అభివృద్ధికి పశువులు, గొఱ్ఱెలు మొదలగు జంతువులు ముఖ్యావసరములు. వానిమేపునకు అడవిలో పోవుటకు పుల్లరివగైరా నిర్బంధములు తొలగించవలయును. గ్రీష్మకాలమందు పశువులు చాలదూరము అడవులలోపోయి సాయంకాలమునకు యిండ్లకు రాజాలవు కనుక అడవిలో పడక చేయవలసి వచ్చినపుడు పడకపుల్లరిని లేకుండా తొలగించవలయును.

3. గడ్డిని నెత్తిబరువులకు మాఫీగా తెచ్చు అనుమతి యిచ్చినరీతి రైతు తనయుపయోగముకై గడ్డిని బండ్లలో తెచ్చుటకుకూడ అనుమతి యివ్వవలయును. బండ్లతో తెచ్చుకొనుటచే కొన్నిదినములకు కావలసిన పచ్చిగడ్డిని ఒకేతూరిగా తెచ్చికొని మిగతకాలమందు రైతు తన సేద్యపు పనులను చూచుకొనుటకు విరామము కలిగియుండును.

4. సేద్యగానికి భూమిసత్తువలకుగాను పచ్చియాకును, ఆకుపాట్టును అడవులలోనుండి ఏభాగమునుండిగాని ఏరకమైన యాకుగాని మాఫీగా తెచ్చుకొనుటకు అవకాశమివ్వవలయును.

5. సేద్యపుపనిముట్లకు వుపయోగపడు కొయ్యసామానులను రిజర్వులలో కాని, అందులో నుండి ప్రతిసంవత్సరము వేలపరచి అమ్మబడుచుండు కూపులలోనుండిగాని తెచ్చుకొనుటకు నామమాత్రమైన ద్రవ్యమును పుచ్చుకొని పర్మిటులను యివ్వవలయును. ప్రస్తుతము ఫారెస్టుకంట్రాక్టర్లను సేద్యగానికి కావలసిన పనిముట్లను అమ్ముటయందు ధరల నిబంధనలు చేసినారే కాని రైతునకు అవసరమగునపుడు సామానులను అందజేయుమార్గములను చేసియుండలేదు. అందులకై అటవీశాఖవారే సేద్యపుపనిముట్లకు వుపయోగపడు కొయ్యలను నిలువచేయుంచి తగ్గువెలలకు రైతులకమ్మవలయును.

6. అడవులలో [illegible]డిపోయిన కొయ్య అనేకముగవున్నది. కాని చెదలంవల్లను, అగ్నిప్రమాదమువల్లను నశించిపోను సర్కారువారు కన్నులార చూచుచున్నారే కాని రైతులు తెచ్చుకొనుటకు అవకాశమివ్వలేదు. అట్టికొయ్యను రైతులు తెచ్చుకొనుటకు అవకాశమివ్వగలరయెడల మేలు.

7. కంటచెట్లకు రైతు తన యుపయోగార్థమై రిజర్వులనుండిగాని రిజర్వు కూపులనుండిగాని తెచ్చుకొనుటకు ఫీజుస్వల్పముగా తీసికొని పర్మిట్లు యివ్వవలయును. ఫారెస్టుకంట్రాక్టర్లు తమ కంటచెట్లనంతయును గ్రామస్థుల సౌకర్యములను గమనించకయే దూరదేశముల మార్కెట్లకు ఎక్కువధర వచ్చునని ఎగుమతి జేయుచున్నారు. అడవి సమీపమునందుండు గ్రామస్థుల సౌకర్యమునకై అడవినుండి తేబడు కంటచెట్లను గ్రామస్థులకు కావలసినంతవఱకు తక్కువధరల కమ్మునట్లును, అందుకుగాను కొంతసఱుకును నిలువయుంచునట్లు ఏర్పాట్లు చేయవలయును.

8. అడవిలోనుండు రాయి, అప్పలు ఇండ్లు, బావులు నీటికాలువలు మొదలగు కట్టడములకుగాను రైతులు మాఫీగా తెచ్చుకొనుటకు వుత్తర్వు యివ్వవలయును.

9. ఫారెస్టునేరములయందు కాంపౌండుఫీజు విధించుటలో ఆఫీసర్లు వారియిష్టానుసారముగా పరిమితిలేకుండా చేయుచున్నారు. గనుక అందులకు న్యాయమైన నిబంధనలు నిర్మించవలయును.

10. ఫారెస్టునేరములందు సామానులు తీసికొనిపోవుటకుగాను వుపయోగింపబడు బండి, యెద్దులు, మిగతజంతువులు వగైరాలను వాస్తాయిలకు విధించుశిక్షకు తోడుగా సర్కారునకు చేర్పవలెను అని మద్రాసు ఫారెస్టుఆక్టు 43 వ సెక్షనులోవున్నదని, ఎద్దులు, బండ్లవగైరాలను సర్కారునకు చేర్చుకొనుచున్నారు. కుదరాల కట్టెపుల్లలు పదియెద్దులు మోసికొనపోవుచున్న గడ్డిమోపులలో వుండినందున 5 గురికి, ఒక్కొక్కనికి 8 అణాలవంతున జుల్మానా విధించుటయేకాక పదియెద్దులనుకూడ సర్కారువారికి చేర్చుకొనునట్లు, కడపజిల్లా సిద్ధవటంతాలూకా, మేజస్ట్రీటు కోర్టులో తీర్మానమయివున్నది. ఇటువంటి సందర్భములలో మేజస్ట్రీటువారికి న్యాయదృష్టితో, 43 వ సెక్షనును తగురీతి విచారించుటకు, ఆ సెక్షనును తగురీతి మార్పుచేయవలెను.

11. ఏచట్టము యెట్లుండినను, అటవీపరిపాలనయందు చట్టములను అమలులో పెట్టుటయందు అధికారులు ప్రజలకష్టముల నెఱింగి కనికరముతో న్యాయపరిపాలన చేయవలయును. నాలుగుఅణాల విలువగల సామాను నష్టమైనపుడు 60 రూపాయలు కాంపౌండుఫీజు విధించి, యివ్వలేనప్పుడు క్రిమినల్ కోర్టులందు ప్రాసిక్యూషనుచేసి జైలునకు పంపుటయు, స్వల్పనేరములకు కాంపౌండుఫీజు విధించకయుండ ఎద్దులను, బండ్లను, గవర్నమెంటునకు చేర్పవలెనని ప్రాసిక్యూషన్ చేయుటయు కనికరముతోకూడిన పనులుకావు.

నెల్లూరు నాగరాజరావు

ప్రస్తుతం ఆత్మకూరులో బోర్డుమిడిల్ స్కూల్ టీచరుగా నున్నారు. వారితో ఉత్తరప్రత్యుత్తరములు జరుపువారు ఆత్మకూరు, నెల్లూరుజిల్లా అని వ్రాయవలెను. బుచ్చిరెడ్డిపాళెంలో లేరు.

నకలు మందుల చూచి మోసపోకుడు

40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనివార్ణిని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.



తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల వారకోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, జురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.


పక్షవాతానికి అమోఘమైనమందు.

ఈమందు 100 సం॥లుగా మా పెద్దలువాడి గుణాన్ని పొందిరి—
ఎంతతీవ్రమైన పక్షవాతంలోనైనా ఆశ్చర్యకరంగా గుణమిచ్చును—
మా అనుభవంలో 100 కి 90 కేసులు గుణమిచ్చినవి—
మిగతవివరాలు ఉత్తరప్రత్యుత్తరాలద్వారా—

వారం మందు రు 5.

—బొమ్మా కేశవులు.
పక్షవాత స్పెషలిస్టు,
సంతపేట, నెల్లూరు.

స్టౌ బీడీ



ఒకసారి పీల్చి పొగాకునందలి సువాసన గమనించుడు.

“రతిమన్మథ కేళివిలాస్”

—:0:—

కామ వికారముచే కనులు గానకతలచిన స్త్రీలతో మితములేక భోగించుటచేతను, ఉష్ణాధిక్యము అయి, ఇంద్రియము పలుచనై స్వప్నస్ఖలితము, శీఘ్రస్ఖలనము కాళ్లు నడుము నొప్పులు, బలహీనము, ఆయాసము, దేహము కృశించుట, సంభోగేచ్ఛ లేకుండుట, శేక అసంతృప్తి మొదలగు వాటిని ఖండించి మూత్రమునందువచ్చు యింద్రియమును అరికట్టి, నరములకు బలమునిచ్చి మంచి శేపశక్తి కలిగించి, యింద్రియమును గట్టిపరచి [illegible] ఆనందభరితునిగాచేసి, దేహమునకు బలము, కాంతి కండపుష్టినిచ్చి, మంచి దీర్ఘశక్తిని కలిగించి రక్తశుద్ధపరచి పుంస్త్వమునిచ్చి రతియందు మన్మథక్రీడ కలిగించు గుళికరాజము యిది యొక్కటియే- వాడినచో గుణము గుపడును- బూటకపుమందులకై ధనము వ్యయపరచకుడు! సీసా 1-కి 20 దినములకు కొనకుడు. కొలదికాలమే యీధరకు అమ్మబడును త్వరపడుడు! రూ 2—0—0 లు. స్త్రీ, పురుష లిద్దరు సేవించుటకు మంచిగుణముగలదు.

వలయువారు:- వెంటనే తపాలాబిళ్లలు 8 అణాలుపంపవలెను.

రఘుపతి పార్మశె,
పత్తేఖాన్‌పేట, నెల్లూరు.

నెల్లూరుజిల్లా అవసర మహాసభ

తీర్మానములు.

10 తేదీ నెల్లూరులో జరిగిన అవసర రైతుమహాసభలో క్రింది తీర్మానములు గావించబడెను.

(1) పోలీసు వారియొక్క బాట్లీవాలాగారిని అరెస్టుగావించుట పౌరస్వత్వపు కనీస హక్కులను నాశనపర్చుటయే. కాంగ్రెసువారి అరెస్టు పట్ల యీసభవారు అసమ్మతిని తెల్పుచు వారిని వెంటనే విడుదల చేయవలసినదిగా కాంగ్రెసు మంత్రివర్గమువారిని యీసభవారు కోరుచున్నారు.

(2) మారటోరియం బిల్లులో ఈక్రింద మార్పులు గావింపవలెను.

ఎ. ఈబిల్లు కాంగ్రెసువారు మంత్రి పదవులను స్వీకరించిన తేదీనుండి అములులో నుంచవలెను.

బి. వ్యవసాయముమీద వచ్చుబడి ⅓ వంతు అనుటకు ⅛ వంతు అనిమార్చవలెను.

సి. యీబిల్లు భూమిని కౌలుకు తీసికొని మస్తాను చేయు రైతులకును రైతులవద్ద కూలీచేయు వ్యవసాయ కూలీలకు వర్తింపవలెను.

డి. నాలుగు వందల రూపాయిలకు మించి సిస్తు చెల్లించు రైతులకు యీబిల్లు వర్తింపదను నియమము పెద్ద ధనిక పెట్టుబడిదారులకును జమీందారులకును లాభము కలిగించునట్లు బిల్లు ఉన్నదని అభిప్రాయపడు చున్నారు. కావున నీనియమము లేక బిల్లు అందరికి వర్తింపవలెను.

ఇ. కోఆపరేటివ్ సొసయిటీలకు జాయింటు స్టాకు కంపెనీలకు రావలసిన బాకీలకు సైతము యీబిల్లు వర్తింపవలెను.

ఎఫ్. యీబిల్లు ధరణములు రాబట్టుకొనుటకును, 1938 సం॥ జూలై నెల 1 తేదీనుండి చేసిన అన్నివిధముల బాకీలకున్నూ యీ బిల్లు అన్వయింపకూడదు.

(3) మారటోరియంయాక్టు అములునందున్నదని ఆలోచింపక సాధ్యమయినంత త్వరలో ఋణపరిష్కారచట్టమును ఈ క్రిందివిధమున గావింపవలెను.

ఎ. రు 100 కి నెల 1 కి నాలుగుఅణాలకంటె అధికముగ వడ్డీ చెల్లకూడదు. అంతేకాక (సింపిల్ ఇంట్రస్) సాదావడ్డీ మాత్రమే వుండవలెను.

బి. పాతక్రొత్త బాకీలన్నిటికిని డిక్రీలకు సంబంధించినవాటికి దావాలోని అసలు మొత్తములకును ఈబిల్లు వర్తింపవలెను.

(సి) 1930 సంవత్సరమునకు పూర్వము తీసుకొనిన బాకీలన్నిటను 50% అసలు తగ్గింపవలెను.

(డి) కోఆపరేటివు సొసైటీలు జాయింటు స్టాకు కంపినీల బాకీకు యీబిల్లు అంగీకరింపబడిన తేదీనుండియే యీబిల్లు అన్వయింపవలెను.

(ఇ) ఋణస్థుడు బాకీలను యెన్ని సంవత్సరములలో చెల్లింపవలెననియు నిర్ణయించుటకు మధ్యవర్తి పరిష్కారసంఘములను ప్రతితాలూకాలకును యేర్పరచవలెను.

(యఫ్) 5 యకరాలు మాగాణిగాని, యకరాలు 10 మెట్టగాని మాత్రం కలిగియున్న రైతు భూమిని కాపు రము చేయుటకుగాను యుంటిని పాడిపశువులను జతిపశువులను ఋణదాతలకు జప్తిచేయు అధికారము ఉండకూడదు.

(జి) యీబిల్లు ననుసరించి బాకీలు తీర్చలేని రైతులకు సర్కారువారే చెల్లించి 40 సంవత్సరముల వాయిదాలమీదను వసూలు చేసుకొనవలెను.

(హెచ్) జాయింటు కుటుంబములవారు చట్టమైనంతవరకు విభాగమైనను పై హక్కులను విడివిడిగా ఉపయోగించుటకు హక్కు కలిగియుండవలెను.

(4) జిల్లా యింజనీరింగు డిపార్టుమెంటువారును రివిన్యూ డిపార్టుమెంటువారును యిరిగేషను పనులకు ఖర్చుపెట్టుటకుగాను ఆసంబ్లీసభ్యులు, రైతుసంఘ ప్రతినిధులుగల జిల్లా సలహాసంఘములను యేర్పరచవలెను.

(5) జిల్లాలోని ప్రతి మేజరు హెడ్‌స్లూస్‌గల కాల్వలకు మీటింగ్లు యేర్పాటుచేయవలెను. యిట్టి ప్రతికాల్వకును ప్రత్యేకముగా పంచాయితీలను యేర్పాటుచేసి ఓవర్‌సియర్లు రివికీ చేయుచుండవలెను.

(6) పెన్నానదిలో సకాలములకు నీరురాకుండుటచే ప్రతి సంవత్సరము విపరీతనష్టము కలుగుచున్నదిగాన తుంగభద్ర ప్రాజెక్టును నెల్లూరుజిల్లాకు కలిపి ప్రస్తుతము డెల్టా క్రిందనున్న మాగాణి పొలములకైనను కావలసిన నీరును జూలై నెల 1 తేదీ నుండి అవసరమైన కాలమువరకు నీరు యివ్వవలసినదిగా కోరుచున్నారు.

(7) హక్కు ననుసరించి పట్టాలులేనందున అనేక బాధలు సిస్తు చెల్లించుటలో అనుభవించుచున్నారు గాన పొలముహక్కు కలిగియుండియు ఓటుహక్కును కోల్పోవుచున్నారుకనుకను ప్రతి రైతు హక్కుల ననుసరించి పట్టాలు యివ్వించు యేర్పాట్లు వెంటనే గావింపవలెను.

(8) యీ జిల్లాలో యిరిగేషను స్కీములు అనేకములు చాల కాలముగా తయారుచేయుటకు వేలకొలది ద్రవ్యముల ఖర్చుపెట్టియుండియు ఇంతవరకు యేమియు ప్రారంభించకుండుట అక్రమమని యీసభవారు హెచ్చరించుచున్నారు.

(9) అత్యవసరమగు కాల్వ మరమ్మత్తులకు సైతము వినియోగించక కాల్వకట్టలమీద సైకిల్సు పోవుటకని వేలకొలది డబ్బు గులక పరుపుటకు యింజనీరింగువారు ఖర్చుపెట్టుట అన్యాయమని యీసభవారు తెలుపుచున్నారు.

ఆనకట్టము, నిరుపయోగము అగు కొదవలూరు చెరువుకట్ట అని చెరువు తొలగింపబడిన భాగమును సైతము వేలకొలది రూపాయలను ఖర్చుపెట్టుట యీసభవారు ఖండించుచున్నారు.

(10) నెల్లూరుజిల్లాలో యీ సంవత్సరము క్రొత్తగా అమలులో పెట్టబడిన ఫారెస్టు పర్మిట్టు పుల్లరిరేట్లు చాలా యెక్కువగా యున్నవనియు 1898 సంవత్సరములో యున్న రేట్లప్రకారమే నిర్ణయించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

మరియు ఈ జిల్లాలోని పశువులు కడపకర్నూలు జిల్లాలకు పోయినప్పుడు ఆ జిల్లాలోని పశువులకు వలెనే యీజిల్లా పశువులకును పుల్లరి వుండవలెను.

(11) పెన్నానదికి నెల్లూరు ఆనకట్ట వద్ద పాలింగ్ షిట్టర్సు పెట్టుట అత్యవసరమనియు సంగం ఆనకట్టవద్ద నెల్లూరు చెరువుకు నీటిపారు కాల్వ పూడుచున్నదిగాన ఆకట్టకు దక్షిణభాగముగ ఆనకట్టకు తూములు కట్టుచూ సదరు కాల్వకు అత్యవసరమైన మార్పులను గావించవలెను.

(12) సదరు గవర్నమెంటువారు గ్రామపునరుద్ధరణకై లేడీ కొమిషన్లకు లక్షలకొలది ద్రవ్యము వినియోగించుట ప్రస్తుతము అనవసరమనియు యీధనమునంతయు అత్యవసరమైన త్రాగుడు నీటిరసతులకును రోడ్లకును వినియోగింపవలెను.

(13) చిన్నరైతులకును కూలీలకును విపరీతమైన వడ్డీరేటుతో ధనము పెట్టుబడిపెట్టి కష్టసుఖముల పాలుచేయుచున్న కాబూలీవారిని ఆంధ్రదేశములో వడ్డీవ్యాపారము చేయకుండుటకై వెంటనే అరికట్టవలెను.

(14) జిల్లాలోని సర్కారు ఉద్యోగస్థులు అన్ని డిపార్టుమెంటులవారును యేండ్లతరబడిగా ఒకేజిల్లాలోనె ఉండుటవలన వారికి కొందరిపై ద్వేషము కొందరిపై అభిమానము కలుగుటయును లంచగొండితనమునకు యెక్కువ అవకాశములు కలుగుచు ప్రజలకు హింసాకరముగా యేర్పడుచున్నదిగాన అట్టి అధికారులను అప్పుడప్పుడు మార్పుచుండుట అత్యవసరము.

(15) నెల్లూరు కోవూరు తాలూకాలయందు నీటిపారుదలలో P. P. W. డిపార్టుమెంటువారు రైతులను మామూళ్లకై హింసించుచున్నారు గాన జిల్లాధికారులును జిల్లావిజిలెన్సు కమిటీవారు సాధ్యమైనంత త్వరలో నీటిపై చర్య గైకొనవలసినదిగా కోరుచున్నారు.

(16) వ్యవసాయదారులకు నీటిసప్లయికాలువ ఎండిపోయినప్పుడును పురుగుబడి చెడిపోయినప్పుడును వాకభూములై నీటిపల్లంగలచే మునుగుచు పోయినప్పుడును సదరు వాకభూములందు వ్యవసాయపు ఖర్చులనిమిత్తం వ్యవధి కాలమునకే ఫలింపకపోవు పిచ్చిరి (నెలవక్కువ పైరులు) పెంచ బాగాగల పెట్టుబడిన్నటిసందర్భములయందు తాలూకా ఆఫీసర్లయొక్క రిమార్కులపై జమాబంది ఆఫీసర్లు నార్మల్‌వాటరు రేటుయొక్క రివిన్యూ బోర్డు రూల్ ను ఊరకొని యకరా 1 కి రు 20-0-0 లవరకు రైతులపై మోపుచుండుటవలన విధించవసూలుచేయుట మిగుల అన్యాయమని సభవారు తీర్మానించుచు నట్టి పరిస్థితులందు అట్టిపన్నును వసూలుచేసినట్టి సందర్భములోని రైతులకు వెంటనే ముజరాలొసంగవలసినదిగాన్ను ఇకమీదట రైతులపై అట్టి అన్యాయపు ఉత్తరవుల మూలమున ఎక్కువశిస్తులు వసూలుపరచకుండా ఉండునట్లును, ఎట్టిసందర్భములయందైనను ఒకే కారుకన్న ఎక్కువపన్ను విధించకుండులాగున జమాబంది ఆఫీసర్లందరికి వెంటనే తాకీదు బంపించవలసినదిగా మద్రాసు గవర్నమెంటువారిని కోరడమయినది.

(17) ఈ మహాసభయొక్క తీర్మానములను వెంటనే మద్రాసుప్రభుత్వమువారికిని ఇతర శాఖలయందుగల జిల్లాఉద్యోగస్థులకు బంపించి అవసర చర్య గైకొనుటకుగా జిల్లాసంఘ కార్యదర్శులను కోరడమయినది.

"వసంత" తలంటుతైలము.

ఇది పచ్చిమూలికలతోను దుంపలతోను తయారు చేయబడినది. ఎక్కువ భాగం బాదం నూనె చేరియున్నది. పైత్యాయిదు మొదలగు జ్వరములకు తలకు రాచిన వెంటనే అత్యధిక వెంపరేచమును తగ్గించును. ముఖ్యముగ మెదడుకోవములను నివారించును. చత్వారము, కండ్లనీరు కారుట, మంటలు, ఎరుపు తిరుగుట, ఎండమాడతేరుండుట, ప్రమలుకట్టుట దినములనాటి తలనొప్పి, మాడుపోటు, శరీర తాపము, క్షయసంబంధమైన ఉడుకు, పిత్త మెకము, మొదలగు వ్యాధులకు దివ్యౌషధము అనేక యోగ్యతాపత్రములు కలవు

సిద్ధరణచికిత్స:- ఆపరేషను అక్కరలేక.

సమస్తరణములకు ఆపరేషను అక్కరలేక చికిత్స చేయబడును. బీదలకు ఉచితము.

8 ఔన్సుల తైలముగల సీసా 1 కి రు 1-4-0

2 ఔన్సుల శాంపిల్ సీసా 1 కి రు 0-4-0

నందం కేశవులు,

తావకాలతిథి, గ్రామం.

రత్నపురుష లేహ్యాం.

ఏకారణవల్ల వచ్చినా - యెంతకాలమునుండి ఉన్నదైనను - ఏమందులవల్ల తగ్గనిదైనను - శుక్ల నష్టమును మాలేహ్యంవల్ల తగ్గి బలముచేసినదని అనేకులవల్ల యోగ్యతాపత్రములుపొంది ఉన్నాను. నెలకోర్సులమందు పోస్టుసహా రు 2-8-0 లు.

వసంత కుసుమాకరం.

మూత్రవ్యాధులు - కుసుమవ్యాధులు మేహములు, తగ్గించు రాకోమధము తులం రు 16 లు.

శ్రీపట్టాభిరామ వైద్యశాల.

రాయవరము,

తూర్పుగోదావరిజిల్లా.



అమృత జీవనము

ఉజ్వల నవయౌవనము

అమృతజీవనము అది ఒకశోభ, ఒకతృప్తి, ఒక ఆనందము. అదే నవనవోజ్వల యౌవనము. సౌఖ్యము. శరీర సౌష్టవము. ఉన్నతత్వము. చెక్కుళ్లకు రాగరక్తిమ. నరములకు సత్తువ నిచ్చి జీవనమంతా—అంతరాయములేని — ఒకే ఒక సౌఖ్య సుధా ప్రవాహము. అమృతమయ సౌఖ్యజీవనము కావలసినవారికి జీవామృతము ప్రసాదించగలదు. జీవామృత సేవనము ఆరోగ్య బలములను ప్రసాదించును—

అమృతమయ జీవనానికి జీవామృతము

ఆయుర్వేదాశ్రమము, ＊ మద్రాసు.

రైతు



2-వ పేజి కొరవ.

గ్రామములందు కనీసము 100 కి 80 మంది రైతు లజాగానున్నారు. వీరిలో చదువుకొనినవారు మిక్కిలి కొద్దిమంది. ఇట్టి పరిస్థితులలో కాంగ్రెసువారు జమీందారీరైతులకు పంపూర్ణమగు రక్షణ యిచ్చుటకు అవసరమగు ఎంతేనియలు చేసినారు. ప్రభుత్వపు రైతువారి రైతు ఎంతకష్టము చెల్లించుచున్నాడో అంతకంటె ఎక్కువ జమీందారీలలోని రైతులు చెల్లించుచున్నారు. ఇట్టి పరిస్థితులలో కాంగ్రెసువారు జమీందారీలలోని రైతులకు ఏ విధమున కూడ సహాయపడలేదు. ప్రభుత్వపు రైతువారి రైతు ఎంతకష్టము చెల్లించుచున్నాడో అంతకంటె ఎక్కువ కష్టములు జమీందారీ రైతులు చెల్లించుచున్నారు. ఇట్టి పరిస్థితులలో కాంగ్రెసువారు జమీందారీరైతులకు పంపూర్ణమగు రక్షణ యిచ్చుటకు అవసరమగు ఎంతేనియలు చేయ